# ముందు మాట

# పీఠిక

| క్రమ సంఖ్య | విషయ సూచిక | పుట సంఖ్య |
|---|---|---|


| | | |
|---|---|---|
| | ముందు మాట | |
| | పీఠిక | |
| | విషయ సూచిక | 4-6 |
| 1.0 | పరిచయము | 7 |
| 1.1 | ప్రస్తావన | 7 |
| 1.2 | వ్యవసాయ వాతావరణ మండలాలు | 7 |
| 1.3 | పంటల సరళి | 8 |
| 1.4 | యంత్రీకరణ ఆవశ్యకత | 8 |
| 1.5 | సంకేతాక్షరములు | 9 |
| 2.0 | ప్రధాన పంటలు - వ్యవసాయ పరికరములు | 10 |
| 2.1 | వరి - వరి - వరి | 10 |
| 2.2 | వరి - వేరుశనగ - మొక్కజొన్న, పప్పు ధాన్యాలు | 11-12 |
| 2.3 | వేరుశనగ - సజ్జ - అపరాలు - పొద్దుతిరుగుడు - పత్తి | 13-14 |
| 2.4 | చెఱుకు - వరి | 15-16 |
| 2.5 | వేరుశనగ - పొగాకు | 17 |
| 3.0 | భూవికాస ఉపకరణములు | 18 |
| 3.1 | ట్రాక్టరు ఆధారిత చదును చేయు పరికరము | 19 |
| 3.2 | లేజరు సహాయంతో భూమిని చదును చేయు పరికరం | 20 |
| 4.0 | దుక్కి / దమ్ము పరికరములు | 21 |
| 4.1 | రెక్క నాగలి | 22 |
| 4.2 | ఉల్టా - పల్టా రెండు రెక్కల నాగలి | 23 |
| 4.3 | చక్రాల నాగలి | 24 |
| 4.4 | టైన్ రకపు కల్‌టివేటం | 25 |
| 4.5 | చక్రాల గుంటక | 26 |
| 4.6 | భ్రమణ నాగలి / రోటవేటరు | 27 |
| 4.7 | వరి గుంటక | 28 |
| 4.8 | ట్రాక్టరు ఆధారిత బోదె పరికరం | 29 |
| 5.0 | విత్తు ఉపకరణములు | 30 |
| 5.1 | విత్తన - ఎరువు గొర్రు | 31 |
| 5.2 | శూన్య దుక్కి గొర్రు | 32 |

| క్రమ సంఖ్య | విషయ సూచిక | పుట సంఖ్య |
|---|---|---|
| 5.3 | పట్టి దుక్కి గొర్రు | 33-34 |
| 5.4 | ట్రాక్టరు ఆధారిత వరి విత్తు పరికరం | 34-35 |
| 5.5 | విత్తనం - ఎరువు వేయు జోడి గొర్రు | 36 |
| 5.6 | బోదెలపై / ఎత్తైన మడిపై విత్తు పరికరం | 37 |
| 5.7 | చెఱుకు కత్తిరించి నాటు పరికరం | 38 |
| 5.8 | స్వయం ఆధారిత వరినారు నాటు పరికరము | 39 |
| 5.9 | కూరగాయలు నారు నాటు పరికరం | 40 |
| 6.0 | అంతర కృషి ఉపకరణములు | 41 |
| 6.1 | డ్రయి ల్యాండ్ పెగ్ విడర్ / మెరకనేల పండ్ల చక్రాల దంతి | 42 |
| 6.2 | మూడు కర్రల చేతి దంతి / వీల్ హ్యాండ్ హో | 43 |
| 6.3 | కోనో వీడరు / శ్రీవరిదంతి / ఖండన శంకు దంతి | 44 |
| 6.4 | పవర్ టిల్లరు ఆధిరిత స్వీపు టైను టిల్లరు | 45 |
| 6.5 | స్వయం ఆధారిత కలుపు తీయు యంత్రం | 46 |
| 6.6 | శక్తి ఛోదక భ్రమణ దంతి | 47 |
| 7.0 | సస్యరక్షణా ఉపకరణములు | 48 |
| 7.1 | న్యాప్‌శాక్ పిచికారీ పరికరము | 49 |
| 7.2 | శక్తిఛోదక న్యాప్-శాక్ పిచికారీ పరికరం | 50 |
| 7.3 | ట్రాక్టరు ఆధిరత భూమ్ స్ప్రెయర్ / గొట్టపు పిచికారీ పరికరం | 51 |
| 7.4 | స్వయం ఆధారిత హైక్లియరెన్స్ స్ప్రేయర్ / ఎత్తైన పిచికారీ యంత్రము | 52 |
| 7.5 | ఏరో - బ్లాస్ట్ పిచికారీ పరికరము | 53 |
| 8.0 | పంట కోత ఉపకరణములు | 54 |
| 8.1 | పీఠము కలిగిన - స్వయం ఆధారిత నిలువుగా సేకరించి కోయు యంత్రం | 55 |
| 8.2 | ట్రాక్టరు ఆధారిత నిలువుగా సేకరించి కోయు యంత్రము | 56 |
| 8.3 | స్వయం ఆధారిత కోసి కట్ట కట్టు యంత్రం | 57 |
| 8.4 | ట్రాక్టరు ఆధారిత జోడి కోత యంత్రం | 58 |
| 8.5 | స్వయం ఆధారిత జోడి కోత యంత్రం | 59 |
| 8.6 | స్వయం ఆధారిత పశుగ్రాస కోత పరికరము | 60 |

| క్రమ సంఖ్య | విషయ సూచిక | పుట సంఖ్య |
|---|---|---|
| 8.7 | వేరుశనగ త్రవ్వి జల్లడ పట్టు పరికరము | 61 |
| 8.8 | చెఱుకు కోత యంత్రం | 62 |
| 9.0 | పంట నూర్పు ఉపకరణములు | 63 |
| 9.1 | బహు పంటల నూర్పు యంత్రం | 64 |
| 9.2 | అక్షప్రవాహ దిశ నూర్పు యంత్రం | 65 |
| 9.3 | వేరువనగ నూర్పు యంత్రం | 66 |
| 9.4 | ప్రొద్దు తిరుగుడు పూలు నూర్పు యంత్రం | 67–68 |
| 9.5 | మొక్కజొొన్న వలుచు పరికరం | 69–70 |
| 10 | వ్యవసాయ యంత్ర – పరికరములు తయారీ దారులు చిరునామా పట్టిక –ఆంధ్రప్రదేశ్ | 71–73 |
| 11 | వ్యవసాయ యంత్రీకరణ – భారత ప్రభుత్వం విధానాలు | 74–77 |
| 12 | వ్యవసాయ యాంత్రీకరణ (అందించే) గరిష్ఠ సహాయ సరళి. | 78–79 |

# 1. పరిచయం

## 1.1. ప్రస్తావన :

ప్రస్తావన ఆంధ్రప్రదేశ్ 2.75, 045 చదరపు కి.మీ. విస్తీర్ణము కలిగిన నాల్గవ పెద్ద రాష్ట్రము. ఇది భారతదేశంలో భౌగోళికంగా 21.34 శాతం భూమిని ఆక్రమిస్తుంది. ఈ రాష్ట్రము $12^0 41'$-220' ఉత్తర అక్షాంశ రేఖలకు మధ్య మరియు $77^0$-$84^0 40'$ తూర్పు తాలాంశ రేఖలకు మధ్యన ఉంది. సరిహద్దు ప్రాంతాలుగా ఉత్తర దిశలో చత్తీస్‌ఖడ్ మరియు ఒరిస్సా రాష్ట్రాలను, తూర్పున బంగాళాఖాత సముద్రమును, దక్షిణాన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను మరియు పడమర మహరాష్ట్ర రాష్ట్రాన్ని కలిగివుంది. 2001 నాటికి ఆంధ్రప్రదేశ్ జనాభా 7,57,27,541 అయితే అందులో మగవారు 3,82,86,811, ఆడవారు 3,74,40,730. మొత్తం జనాభా, భారతదేశ జనాభాలో 74 శాతంగా ఉన్నది. 1 చదరపు కిలో మీటర విస్తీర్ణంలో 242 మంది జనాభా నివసిస్తూ వున్నారు. (జనాభా సాంద్రత 242/1 చ.కి.మీ.). వ్యవసాయానికి నీరు బావులు, ప్రాజెక్టు కాలువలు, చెఋవుల ద్వారా సరఫరా చేయబడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో 70 శాతం జనాభా వ్యవసాయంపైనే ఆధారపడ్తూ దేశంలోనే పెద్ద ఎత్తున వరి పంటిస్తున్న రాష్ట్రాలలో ఒకటిగా నిలుస్తుంది.

## 1.2. వ్యవసాయ వాతావరణ మండలాలు :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దక్షిణ పీఠభూమి, ఎత్తైన కనుమలుగా విస్తరించి ఉన్నది. భిన్న వాతావరణం మరియు భూపరిస్థితుల కారణంగా రాష్ట్రాన్ని ఏడు వ్యవసాయ వాతావరణ మండలాలుగా విభజించారు. అవి

1) కృష్ణా – గోదావరి డెల్టా మండలము
2) ఉత్తర కోస్తా మండలము
3) దక్షిణ మండలము
4) ఉత్తర తెలంగాణా మండలము
5) దక్షిణ తెలంగాణా మండలము
6) తక్కువ వర్షపాతం గల రాయలసీమ మండలము
7) మిక్కిలి ఎత్తయిన గిరిజన మండలము.

భిన్న సంస్కృతుల దృష్ట్యా రాష్ట్రాన్ని కోస్తా ఆంధ్రా, తెలంగాణా మరియు రాయలసీమలని మూడు ప్రాంతాలుగా విభజించారు.

ఆంధ్రరాష్ట్రంలో ఉష్ణోగ్రత $20^0$c నుంచి $41^0$c మధ్య వరకు ఉంటుంది. రాష్ట్రములోని ముఖ్యమైన నేలలు నల్లరేగడి, ఒండ్రుమట్టి, బంకమట్టి, తీర ప్రాంతపు ఇసుక ఉప్పు నేలలుగా ఉన్నాయి. రాష్ట్రంలో జూన్ నుంచి సెప్టెంబరు నెలల మధ్య కురిసే సరాసరి వర్షపాతము 500–1500 మి.మీ.గా ఉంటుంది. దక్షిణ తెలంగాణా మండలములో సరాసరి వర్షపాతము 700–900 మి.మీ.గాను; ఉత్తర తెలంగాణా మండలములో 900–1150 మి.మీ.గాను, తక్కువ వర్షపాతము గల రాయలసీమలో 500–750 మి.మీ.గాను, ఎత్తైన గిరిజన మండలంలో 1400 మీ.మీ.గాను, కృష్ణా – గోదావరి డెల్టాలో 800–1100 మి.మీ.గాను, ఉత్తర కోస్తాలో 1000–1100 మి.మీ.గాను, దక్షిణ మండలము 700–1050 మి.మీ.గాను నమోదు చేయబడింది.

## 1.3. పంటల సరళి :

రాష్ట్రంలో ఖరీఫ్ పంట కాలంలో ఎక్కువగా వరి, పత్తి, వేరుశనగ మరియు రబీ పంట కాలంలో వరి, కుసమ పంటలను పండిస్తారు. ఇవేగాక రాష్ట్రంలో మినుము, చెఱకు, పొగాకులను కూడా ముఖ్య పంటలుగా పండిస్తారు.

రాష్ట్రంలో 67 శాతం రైతులు 2 హెక్టార్లు, అంతకన్నా తక్కువ భూమిని, 19 శాతం రైతులు 2–4 హెక్టార్ల భూమిని, 10 శాతం రైతులు 4 హెక్టార్ల భూమిని కలిగివున్నారు. వీరంతా భూమిని ట్రాక్టరు లేకుండానే సాగు చేస్తూ ఉన్నారు. వీరు రాష్ట్ర రైతులలో 38 శాతాన్ని ఆక్రమిస్తూ ఉన్నారు. 49 శాతం రైతులు భూమిని ట్రాక్టరుచే సాగుచేస్తూవున్నారు. వీరిలో 1.3 శాతం రైతులు 2 హెక్టార్లు భూమి వరకు, 0.7 శాతం రైతులు 2–4 హెక్టార్ల భూమిని కలిగివున్నారు.

## 1.4. యాంత్రీకరణ ఆవశ్యకత :

దేశంలో మిగిలిన చోట్ల రైతులు పశుశక్తి నుంచి విద్యుత్తు – యాంత్రిక శక్తి వాడకాన్ని ఎక్కువ చేస్తూ ఉంటే రాష్ట్రంలో ఈ ప్రగతి చాలా మందకొడిగా సాగుతూవుంది. శ్రీవరి సాగులో యంత్ర పరికరాల వినియోగంకై A.I.C.R.P. (All India Coordinated Research Project) ఎక్కువగా కృషి చేస్తూవున్నది. రాష్ట్ర వ్యవసాయంలో యంత్ర పరికరాల వినియోగం పెరగడానికి, యంత్ర పరికరాలపై అవగాహనా శిబిరాలను ఏర్పాటు చేసి, పరికరాల ప్రత్యక్ష ప్రదర్శనలను ఎక్కువ చేయాల్సిన అవసరం ఉంది.

## 1.4. సంకేతాక్షరములు :

| | | | |
|---|---|---|---|
| 1) | బి.ఐ.యస్ | = | బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్డు |
| 2) | సెం.మీ. | = | సెంటిమీటర్ |
| 3) | (హె) | = | హెక్టార్ |
| 4) | హెచ్.పి | = | హార్స్ పవర్ / అశ్వశక్తి |
| 5) | హె / గం॥ | = | హెక్టార్ పర్ గంట |
| 6) | ఐ.సి.ఎ.ఆర్ | = | ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ |
| 7) | కె.జి. (కి.గ్రా) | = | కిలోగ్రామ్ |
| 8) | కె.యం.(కి.మీ) | = | కిలో మీటర్ |
| 9) | కి.మీ. / గం॥ | = | కిలో మీటర్ పర్ గంట |
| 10) | కె.వి.కె. | = | కృషి విజ్ఞాన కేంద్రములు |
| 11) | కి.వాట్ | = | కిలో వాట్ |
| 12) | లీ | = | లీటర్ |
| 13) | మీ. | = | మీటర్ |
| 14) | మినిట్ (మినీ) | = | మినిట్ |
| 15) | మి.లీ. | = | మిల్లీ లీటర్ |
| 16) | యన్ | = | న్యూటాన్ |
| 17) | ఓ.ఇ.సి.డి. | = | ఆర్గనేషన్ ఫర్ ఎకనామిక్ కార్పొరేషన్ & డెవలప్‌మెంట్ |
| 18) | పి.టి.ఓ. | = | పవర్ టేక్ ఆఫ్ |
| 19) | ఆర్.పి.యం. | = | రెవల్యూషన్ ఫర్ మినిట్ |
| 20) | యస్ | = | సెకండ్ |
| 21) | % | = | శాతము |
| 25) | $^0$($^0$c) (సెల్సీయస్) | = | డిగ్రీ / కోణము |
| 26) | పొ | = | పొడవు |
| 27) | వె | = | వెడల్పు |
| 28) | ఎ | = | ఎత్తు |
| 29) | గం | = | గంట |
| 30) | రూ | = | రూపాయలు |
| 31) | మి.లీ/ని | = | మిల్లిలీటరు పర్ నిమిషము |
| 32) | మీ/సె | = | మీటరు / సెకను |
| 33) | మీ | = | మీటరు |

## 2. ప్రధాన పంటలు - వ్యవసాయ పరికరములు

**2.1.ఎ. వరి - వరి - వరి :**

| క్ర. సం. | యంత్ర రకము / పేరు | | ధర (రూపాయలలో) | వర్ణన పేజి సంఖ్య |
|---|---|---|---|---|
| 1. | భూవికాస ఉపకరణములు | | | 16 |
| | లేజరుతో భూమిని చదును చేయు పరికరం | | 3.50,000 | 18 |
| 2. | దుక్కి పరికరములు | | | 19 |
| | రెక్క నాగలి | 25,000 – | 40,000 | 20 |
| | ఉల్టా – పల్టా 2 రెక్కల నాగలి | 60,000 – | 1,20,000 | 21 |
| | చక్రాల నాగలి | 30,000 – | 45,000 | 22 |
| | టైన్ రకపు టిల్లరు | 15,000 – | 25,000 | 23 |
| | చక్రాల గుంటక | 25,000 – | 60,000 | 24 |
| | భ్రమణ నాగలి (రోటవేటర్) | 70,000 – | 1,00,000 | 25 |
| | వరిగుంటక | | 20,000 | 26 |
| 3. | విత్తు ఉపకరణములు | | | 28 |
| | ట్రాక్టరు ఆధారిత వరి విత్తు పరికరములు | | 50,000 | 32–33 |
| | వరినారు నాటు యంత్రం | | 4,00,000–6,00,000 | 37 |
| 4. | అంతరకృషి ఉపకరణములు | | | 39 |
| | కోనోవీడరు/శ్రీవరి దంతి/ఖండన శంకుదంతి | | 1500 | 42 |
| 5. | సస్యరక్షణా ఉపకరణములు | | | 46 |
| | న్యాప్ – శాక్ పిచికారీ పరికరము | | 2500 | 47 |
| | శక్తి చోధక న్యాప్ – శాక్ పిచికారీ పరికరము | | 7000 | 48 |
| 6. | పంటకోత ఉపకరణములు | | | 52 |
| | కూర్చోని – స్వయం ఆధారిత – నిలువుగా సేకరించి కోయు యంత్రము | | 1,20,000 | 53 |
| | ట్రాక్టరు ఆధిరత నిలువుగా సేకరించి కోయు యంత్రం | | 45,000 | 54 |
| | స్వయం ఆధిరత కోసి కట్టు యంత్రము | | 2,00,000 | 55 |
| 7. | పంట నూర్పు ఉపకరణములు బహు పంటల | | | 61 |
| | నూర్పు యంత్రం యక్సియల్ ఫ్లోవరి నూర్పు యంత్రం | | 80,000 | 63 |

బి) వరి-వేరుశనగ / మొక్కజొన్న / పప్పుధాన్యాలు :

| క్ర. సం. | యంత్ర రకము | | ధర (రూపాయలలో) | వర్ణన పేజి సంఖ్య |
|---|---|---|---|---|
| 1. | భూవికాస ఉపకరణములు | | | 16 |
| | లేజరుతో భూమిని చదును చేయు పరికరం | | 3,50,000 | 17 |
| 2. | దుక్కి పరికరములు | | | 19 |
| | రెక్క నాగలి | 25,000– | 40,000 | 20 |
| | ఉల్టా – పల్టా 2 రెక్కల నాగలి | 60,000– | 1,20,000 | 21 |
| | చక్రాల నాగలి | 30,000– | 45,000 | 22 |
| | టైన్ రకపు టిల్లరు | 15,000– | 25,000 | 23 |
| | చక్రాల గుంటక | 25,000– | 60,000 | 24 |
| | భ్రమణ నాగలి (రోటవేటర్) | 70,000– | 1,00,000 | 25 |
| | వరిగుంటక | | 20,000 | 26 |
| 3. | విత్తు ఉపకరణములు | | | 28 |
| | ట్రాక్టరు ఆధారిత వరి విత్తు పరికరములు | | 50,000 | 32–33 |
| | వరినారు నాటు యంత్రం | 4,00,000– | 6,00,000 | 37 |
| | విత్తన – ఎరువు గొర్రు | | 35,000 | 29 |
| | బోదెలపై విత్తు గొర్రు | | 40,000 | 35 |
| | శూన్యదుక్కి – విత్తు గొర్రు | | 35,000 | 30 |
| | పట్టి దుక్కి – విత్తు గొర్రు | | 50,000 | 31–32 |
| 4. | అంతరకృషి ఉపకరణములు | | | 39 |
| | కోనోవీదరు/శ్రీవరి దంతి/ఖండన శంకుదంతి | | 1500 | 42 |
| | శక్తి చోధక భ్రమణ కలుపుతీయు యంత్రం | | 58,000 | 45 |
| | మెరకనేల పండ్ల చక్రాల దంతి / డ్రయి ల్యాండ్ పెగ్‌వీడర్ | | 800 | 40 |
| | స్వయం ఆధారిత కలుపు తీయు యంత్రం | 60,000– | 70,000 | 44 |
| | పవర్ టిల్లర్ ఆధారిత స్వీప్‌టయిన్ టిల్లర్ | | 15,000 | 43 |

| క్ర. సం. | యంత్ర రకము | ధర (రూపాయలలో) | వర్ణన పేజి సంఖ్య |
|---|---|---|---|
| 5. | సస్యరక్షణా ఉపకరణములు | | 46 |
| | న్యాప్ – శాక్ పిచికారీ పరికరము | 2500 | 47 |
| | శక్తి చోధక న్యాప్ – శాక్ పిచికారీ పరికరము | 7000 | 48 |
| | గొట్టపు పిచికారీ పరికరము / ట్రాక్టర్ ఆధారిత (భూమి స్ప్రేయర్) | 40,000 | 49 |
| | స్వయం ఆధారిత (హైక్లియరెన్స్ స్ప్రేయర్) ఎత్తైన పిచికారీ యంత్రము. | 80,000 | 50 |
| 6. | పంటకోత ఉపకరణములు | | 52 |
| | కూర్చోని – స్వయం ఆధారిత – నిలువుగా సేకరించి కోయు యంత్రము | 1,20,000 | 53 |
| | ట్రాక్టరు ఆధారిత నిలువుగా సేకరించి కోయు యంత్రం | 45,000 | 54 |
| | వేరుశనగ త్రవ్వి – జల్లడపట్టు పరికరము | 60,000 | 59 |
| | జోడికోల్ పరికరం | 12,00,000–14,00,000 | 56 |
| | స్వయం ఆధిరత కోసి కట్టు యంత్రము | 2,00,000 | 55 |
| 7. | పంట నూర్పు ఉపకరణములు | | 61 |
| | బహు పంటల నూర్పు యంత్రం | 1,20,000 | 62 |
| | వేరుశనగ నూర్పు యంత్రం | 60,000 | 64 |
| | ప్రొద్దు తిరుగుడు పూలు నూర్పు యంత్రం | 60,000 | 65–66 |
| | మొక్కజొన్న వలుచు పరికరము | 30,000 | 67–68 |

**సి) వేరుశనగ - సజ్జ / అపరాలు / పొద్దుతిరుగుడు / పత్తి :**

| క్ర. సం. | యంత్ర రకము | | ధర (రూపాయలలో) | వర్ణన పేజి సంఖ్య |
|---|---|---|---|---|
| 1. | భూవికాస ఉపకరణములు | | | 16 |
| | చదును చేయు పరికరము | | 20,000 | 17 |
| | లేజరుతో భూమిని చదును చేయు పరికరం | | 3,50,000 | 18 |
| 2. | దుక్కి పరికరములు | | | 19 |
| | రెక్క నాగలి | 25,000– | 40,000 | 20 |
| | ఉల్టా – పల్టా 2 రెక్కల నాగలి | 60,000– | 1,20,000 | 21 |
| | చక్రాల నాగలి | 30,000– | 45,000 | 22 |
| | టైన్ రకపు టిల్లరు | 15,000– | 25,000 | 23 |
| | చక్రాల గుంటక | 25,000– | 60,000 | 24 |
| | భ్రమణ నాగలి (రోటవేటర్) | 70,000– | 1,00,000 | 25 |
| | బోదెల పరికరము | | 20, 000 | 27 |
| 3. | విత్తు ఉపకరణములు | | | 28 |
| | విత్తనం – ఎరువు వేయు గొర్రు + జోడి గొర్రు | | 65,000 | 34 |
| | బోదెలపై విత్తు గొర్రు | | 40,000 | 35 |
| 4. | అంతర కృషి ఉపకరణములు | | | 39 |
| | పవర్ టిల్లర్ ఆధారిత స్వీప్ టయిన్ టిల్లర్ | | 15,000 | 43 |
| | డ్రయి ల్యాండ్ పెగ్‌వీడర్ | | 800 | 40 |
| | స్వయం ఆధారిత కలుపు తీయు యంత్రం | 60,000– | 70,000 | 44 |
| 5. | సస్యరక్షణా ఉపకరణములు | | | 46 |
| | న్యాప్ – శాక్ పిచికారీ పరికరము | | 2500 | 47 |
| | శక్తి చోధక న్యాప్ – శాక్ పిచికారీ పరికరము | | 7000 | 48 |
| | గొట్టపు పిచికారీ పరికరము / ట్రాక్టర్ ఆధారిత (భూమి స్ప్రేయర్) | | 40,000 | 49 |
| | స్వయం ఆధారిత (హైక్లియరెన్స్ స్ప్రేయర్) ఎత్తైన పిచికారీ యంత్రము | | 80,000 | 50 |

| క్ర. సం. | యంత్ర రకము | ధర (రూపాయలలో) | వర్ణన పేజి సంఖ్య |
|---|---|---|---|
| 6. | పంటకోత ఉపకరణములు | | 52 |
| | ట్రాక్టరు ఆధారిత నిలువుగా సేకరించి కోయు యంత్రం | 45,000 | 54 |
| | ట్రాక్టరు ఆధారిత నూర్పు జోడి యంత్రం | 12,00,000– 14,00,000 | 56 |
| | వేరుశనగ త్రవ్వి – జల్లడపట్టు పరికరము | 60,000 | 59 |
| 7. | పంట నూర్పు ఉపకరణములు | | 61 |
| | బహు పంటల నూర్పు యంత్రం | 1,20,000 | 62 |
| | వేరుశనగ నూర్పు యంత్రం | 60,000 | 64 |
| | ప్రొద్దు తిరుగుడు పూలు నూర్పు యంత్రం | 60,000 | 65–66 |

## డి) చెఱుకు - వరి

| క్ర. సం. | యంత్ర రకము | ధర (రూపాయలలో) | వర్ణన పేజి సంఖ్య |
|---|---|---|---|
| 1. | భూవికాస ఉపకరణములు | | 16 |
| | చదును చేయు పరికరము | 20,000 | 17 |
| | లేజరుతో భూమిని చదును చేయు పరికరం | 3,50,000 | 18 |
| 2. | దుక్కి పరికరములు | | 19 |
| | రెక్క నాగలి | 25,000– 40,000 | 20 |
| | ఉల్టా – పల్టా 2 రెక్కల నాగలి | 60,000– 1,20,000 | 21 |
| | చక్రాల నాగలి | 30,000– 45,000 | 22 |
| | టైన్ రకపు టిల్లరు | 15,000– 25,000 | 23 |
| | చక్రాల గుంటక | 25,000– 60,000 | 24 |
| | భ్రమణ నాగలి (రోటవేటర్) | 70,000– 1,00,000 | 25 |
| | వరి చక్రాల గుంటక | 20,000 | 26 |
| 3. | విత్తు ఉపకరణములు | | 28 |
| | ట్రాక్టరు ఆధారిత వరి విత్తు | 50,000 | 32–33 |
| | చెఱుకు కత్తిరించి నాటు పరికరము | 1,00,000 | 36 |
| | వరినారు నాటు యంత్రము | 4,00,000– 6,00,000 | 37 |
| 4. | అంతర కృషి ఉపకరణములు | | 39 |
| | కోనోవీడరు / శ్రీవరి దంతి / ఖండన కంకపు దంతి | 1500 | 42 |
| | పవర్ టిల్లర్ ఆధారిత స్విప్ టైన్‌కల్‌టివేటరు | 15,000 | 43 |
| | స్వయం ఆధారిత కలుపు తీయు యంత్రం | 60,000–70,000 | 44 |
| | శక్తిబోధక భ్రమణ కలుపు తీయు యంత్రం | 58,000 | 45 |
| 5. | సస్యరక్షణా ఉపకరణములు | | 46 |
| | న్యాప్ – శాక్ పిచికారీ పరికరము | 2500 | 47 |
| | శక్తి చోధక పిచికారీ పరికరము | 7000 | 48 |
| | ట్రాక్టరు ఆధారిత భూమ్ స్ప్రియర్ | 40,000 | 49 |

| క్ర. సం. | యంత్ర రకము | ధర (రూపాయలలో) | వర్ణన పేజి సంఖ్య |
|---|---|---|---|
| 6. | పంటకోత ఉపకరణములు | | 52 |
| | స్వయం ఆధారిత నిలువుగా సేకరించి కోయు యంత్రం | 1,20,000 | 53 |
| | ట్రాక్టరు ఆధారిత నిలువుగా సేకరించి కోయు యంత్రం | 45,000 | 54 |
| | జోడికోత యంత్రం | 12,00,000–14,00,000 | 56 |
| | స్వయం ఆధారిత కోసి కట్టు యంత్రం | 2,00,000 | 55 |
| 7. | పంట నూర్పు ఉపకరణములు | | 61 |
| | బహు పంటల నూర్పు యంత్రం | 1,20,000 | 62 |
| | అక్ష ప్రవాహ దిశ వరి నూర్పు యంత్రం | 80,000 | 63 |

## ఇ) వేరుశనగ - పొగాకు

| క్ర. సం. | యంత్ర రకము | ధర (రూపాయలలో) | వర్ణన పేజి సంఖ్య |
|---|---|---|---|
| 1. | భూవికాస ఉపకరణములు | | 16 |
| | చదును చేయు పరికరము | 20,000 | 17 |
| | లేజరుతో భూమిని చదును చేయు పరికరం | 3,50,000 | 18 |
| 2. | దుక్కి/దమ్ము పరికరములు | | 19 |
| | రెక్క నాగలి | 25,000– 40,000 | 20 |
| | ఉల్టా – పల్టా 2 రెక్కల నాగలి | 60,000– 1,20,000 | 21 |
| | చక్రాల నాగలి | 30,000– 45,000 | 22 |
| | టైన్ రకపు టిల్లరు | 15,000– 25,000 | 23 |
| | చక్రాల గుంటక | 25,000– 60,000 | 24 |
| | భ్రమణ నాగలి (రోటవేటర్) | 70,000– 1,00,000 | 25 |
| 3. | విత్తు ఉపకరణములు | | 28 |
| | ట్రాక్టరు ఆధారిత విత్తు పరికరం | 35,000 | 29 |
| | ట్రాక్టరు ఆధారిత బోదెలపై విత్తు పరికరం | 40,000 | 35 |
| | ట్రాక్టరు ఆధారిత కూరగాయల నారు నాటు పరికరం | 35,000– 40,000 | 38 |
| 4. | అంతర కృషి ఉపకరణములు | | 39 |
| | స్వయం ఆధారిత కలుపు తీయు యంత్రం | 60,000– 70,000 | 44 |
| | స్వీప్ టైను టిల్లరు | 15,000 | 43 |
| | శక్తిబోధక భ్రమణ కలుపు తీయు యంత్రం | 58,000 | 45 |
| 5. | సస్యరక్షణా ఉపకరణములు | | 46 |
| | న్యాప్ – శాక్ పిచికారీ పరికరము | 2500 | 47 |
| | శక్తి చోధక పిచికారీ పరికరము | 7000 | 48 |
| | గొట్టపు పిచికారి పరికరము ట్రాక్టరు ఆధారిత భూమ్ స్ప్రియర్ | 40,000 | 49 |
| | స్వయం ఆధారిత (హైక్లియరెన్స్ స్ప్రేయర్) | 80,000 | 50 |
| 6. | పంటకోత ఉపకరణములు | | 52 |
| | వేరుశనగ త్రవ్వి జల్లెడ పట్టు పరికరము | 60,000 | 59 |

# 3.0. భూవికాస ఉపకరణములు

3.1. ట్రాక్టరు ఆధారిత చదును చేయు పరికరము

3.2. లేజరు సహాయంతో నేలను చదును చేయు యంత్రము

## 3.1. ట్రాక్టరు ఆధారిత చదును పరికరము



**రూపవర్ణన :**

ఈ పరికరానికి చట్టము, 3 పాయింట్ల లింకు, కత్తిరించు గోకుడు కత్తి మరియు మందమైన వంపు రేకుతో మూయబడిన ఇరుప్రక్కలు. దీని వలన పరికరానికీ ఒకటో మాదిరి ఆకారంలో ఏర్పడుతుంది. ఈ పరికరపు బ్లేడు / కత్తి మీడియమ్ కార్బన్ స్టిల్ లేదా లో అల్లామ్ స్టీల్‌తో 2 హెచ్.ఆర్.సి. వరకు హార్డెడ్ టెంపర్‌డ్ పద్ధతి ద్వారా తయారు చేయబడింది. కత్తి వంపు రేకుతో పాస్ట్ పీనర్స్ సహాయంతో అరిగిపోయినపుడు తీసెయ్యడానికీ వీలుగా అమర్చబడి ఉంటుంది. ట్రాక్టరు యొక్క హైడ్రాలిక్ సహాయంతో ఈ పరికరం పనితనము నియంత్రించబడుతుంది.

**కొలతలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మీ) | – | 1840 |
| వెడల్పు (మి.మీ.) | – | 700 |
| ఎత్తు (మి.మీ.) | – | 700 |

**బ్లేడు పరిమాణం :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | – | 1830 |
| వెడల్పు (మి.మీ.) | – | 75 |
| మందం (మి.మీ.) | – | 8 |
| బరువు (కేజీ) | – | 90 |

నిర్ణీత శక్తి (హెచ్.పి./కి.హె) – 35/20,25 ట్రాక్టరు.

**ఉపయోగం :**

ఈ పరికరం ద్వారా భూమిని సమానంగా చదును చేయుటకు ఉపయోగించుదురు.

**ధర :** రూ. 20,000/–లు సుమారుగా

## 3.2. లేజర్ సహాయంతో భూమిని చదును చేయు పరికరం



**రూపవర్ణన :**

ఇది బకెట్ ఆకారంలో ఉండును. దీనిపై భాగమున లేజర్ కిరణాలు ఆకర్షించు సామర్థ్యం గల పరికరం బిగించబడియుండును. దీని వెనుక రెండు చక్రాల మధ్య హైడ్రాలిక్ పంపు బిగించబడియుండును. వెలువడే లేజర్ కిరణాలకి అనుగుణంగా పైకి క్రిందికి కదులుతూ భూమిని సమానంగా చదును చేయును.

**కొలతలు :**

| | | |
|---|---|---|
| లేజర్ సోర్సు | - | < 5 మి.మీ. 635 ఎన్.ఎమ్. |
| ఆపరేటింగ్ వ్యాసము | - | 800 పైన |
| గ్రేడ్ రేంజ్ % | - | (-10+0+15 మ్యామిల్ ఆక్సైన్) |
| రిమోట్ కంట్రోల్ రకం | - | పూర్తి - 2 మార్గాల అనుసంధానం |
| గ్రేడ్ ఆక్యులెస్సి | - | 0.015, 3 మి.మీ. @ 30 మీ. |
| వక్తి ఆవశ్యకత (h,p/kw) | - | 60/45 |

**ఉపయోగం :**

ఈ పరికరంతో ఒకటి లేదా రెండు దిశలలో భూమిని అత్యంత నైపుణ్యంతో చదును చేయవచ్చు.

**ధర :**

రూ. 3,50,000/-

# 4. దుక్కి / దమ్ము పరికరములు

4.1. రెక్క నాగలి

4.2. ఉల్టా - పల్టా 2 రెక్కల నాగలి

4.3. చక్రాల నాగలి

4.4. టైనురకపు కల్టివేటరు

4.5. చక్రాల గుంటక

4.6. భ్రమణ నాగలి

4.7. వరి చక్రాల గుంటక

4.8. ట్రాక్టరు ఆధారిత బోదె పరికరము

## 4.1. రెక్క నాగలి




**రూపవర్ణన :**

ఇది ట్రాక్టరు ఆధారిత ప్రథమ కృషి పరికరము. ఇది కర్రు మొనరెక్క, ల్యాండ్ సైడు, ఫ్రోగ్, చట్టము, నాగలి తగిలించు భాగము మొదలైనవి కలిగి ఉంటుంది. కర్రు మరియు కర్రు మొన పొడవైన ఆకారములో హైకార్బన్ స్టీల్ లేదా లో అల్లామ్ స్టీల్‌తో తయారు చేస్తారు. ఈ రెండు 45 హెచ్.ఆర్.సి. వరకు హార్దెనడ్ మరియు టెంపరడ్ పద్ధతిలో తయారు చేస్తారు. ట్రాక్టరు యొక్క హైడ్రాలిక్ సహాయంతో ఈ పరికరపు పనితనము నియంత్రించబడుతుంది.

| | | |
|---|---|---|
| మడకల సంఖ్య | - | 2 - 4 |
| బరువు (కేజి) | - | 253 - 386 |
| పొడవు (మి.మీ.) | - | 1778 - 2392 |
| వెడల్పు (మి.మీ.) | - | 889 - 1194 |
| ఎత్తు (మి.మీ.) | - | 1092 - 1092 |
| సామర్థ్యం | - | 1.5 - 2.0 |


**ఉపయోగం :**

దీనిని ప్రథమ కృషి పరికరముగా ఉపయోగిస్తాము. మిగిలిపోయిన పంట మొక్కల మొదళ్ళను, ఎరువును మట్టిలోనికి బాగా కలిపివేస్తుంది. దీనివలన మట్టి ఎక్కువ తేమను మరియు సారాన్ని గ్రహిస్తుంది. అంతేగాక ఇది పశువుల ఎరువు లేదా సున్నము మొ॥వి భూమిలో బాగా కలిసిపోయేలా తిప్పివేస్తుంది.

**ధర :**

రూ. 25,000 - 40,000/-

## 4.2. ఉల్టా - పల్టా రెండు రెక్కల నాగలి



**రూపవర్ణన :**

ఇది రెక్కనాగలి నిర్మాణాన్ని కలిగివుంది. ఉల్టా – పల్టా సౌకర్యంతో ఉంటుంది. క్రింది వైపునున్న రెండు నాగళ్ళు దున్నుతున్నపుడు పైనవున్న రెండు నాగళ్ళు విశ్రాంతిగా ఉంటాయి. ఉల్టా – పల్టా నాగలితో భూమిని దున్నుకుంటే ఎపుడూ కూడా మిట్ట పల్లాలు ఏర్పడవు. ఉల్టా – పల్టా సౌకర్యాన్ని వీవరు సహాయంతోగాని హైడ్రాలికు అమరికతోగాని పొందవచ్చు. దీనిని ట్రాక్టరుకు తగిలించినపుడు రెండేసి నాగళ్ళు కూడా $180^0$ తిరుగుతాయి. దీనిని ప్రథమ కృషి పరికరంగా బీడు భూములలో ఉపయోగిస్తాము.

**కొలతలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | – | 320 |
| వెడల్పు (మి.మీ.) | – | 367 (ముందు భాగం) |
| బరువు (కేజి) | – | 260 |
| మడకల సంఖ్య | – | నాలుగు (రెండు వెనుకల) |
| దున్నె సమర్థత (హె/గం) | – | 0.20 నుండి 0.25 |
| సార్థకత (%) | – | 90 |
| శక్తి ఆవశ్యకత | – | 65/48.75 మరియు పైన |

**ఉపయోగం :**

దీని యొక్క ఉల్టా – పల్టా అమరిక చాలా వేగవంతముగా జరుగుతుంది. ఈ పరికరముతో దున్నుట వలన పొలం మధ్యలో ఎటువంటి మిట్ట పల్లాలు లేకుండా అన్ని సాళ్ళు ఒకే రీతిలో ఏర్పడతాయి.

**ధర :** రూ. 60,000 – 1,20,000

## 4.3. చక్రాల నాగలి





**రూపవర్ణన :**

ఈ పరికరానికి, ముఖ్య చట్టము, చక్రము మొ॥ భాగాలు వుంటాయి. కొన్ని పరికరాలలో మడకల సంఖ్య అవసరానికి తగ్గట్టు పెంచుకొనే సౌలభ్యం కలదు. సాలు యొక్క వెడల్పు మరియు లోతులను సవరించడానికి వీలుగా నాగలి యొక్క డిస్క్ యాంగిల్ ($40-45^0$) మరియు టిల్ఫ్ యాంగిల్ ($15-25^0$) కలవు. సాధారణంగా దీనిని రెక్క నాగలి ఉపయోగపడని భూములలో లోతుగా దున్నటానికి ఉపయోగిస్తారు.

**కొలతలు :**

| | | |
|---|---|---|
| మడకల సంఖ్య | – | 2 – 4 |
| చక్రాల వ్యాసం (మి.మీ.) | – | 600 – 800 |
| పొడవు (మి.మీ.) | – | 1180 – 2362 |
| వెడల్పు (మి.మీ.) | – | 889 – 1194 |
| ఎత్తు (మి.మీ.) | – | 1092 – 1118 |
| సాలు యొక్క వెడల్పు (మి.మీ.) | – | 200 – 300 |
| సవరణ ద్వారా లభించు వెడల్పు | – | 600 – 1200 |
| లభించే లోతు (మి.మీ.) | – | సుమారుగా 300 |
| బరువు (కేజి) | – | 236 – 376 |
| శక్తి ఆవశ్యకత | – | 25 – 50 ట్రాక్టరు. |

**ఉపయోగం :**

దీనిని సామాన్యంగా రేగడి, మెరక, బీడు, రాళ్ళ నేలల్లో మరియు కోతకు గురయ్యే నేలల్లో ప్రథమ కృషి పరికరంగా ఉపయోగిస్తాము.

**ధర :** రూ. 30,000 – 45,000

## 4.4. టైన్ రకపు కల్టివేటర్






**రూపవర్ణన :**

ఈ పరికరము చట్టము, సాదా కొయ్యలు లేదా స్ప్రింగు కొయ్యలు, ఉల్టా – పల్టా షవల్స్, 3–పాయింట్ల లింకు మొదలైనవి కలిగివుంటుంది. ఈ పరికరాన్ని ద్వితియ కృషికి మేలైన విత్తనమడి తయారీకి విత్తుటకు పంట చిన్నగా ఉన్నప్పుడు కలుపు నివారణకు ఉపయోగిస్తారు. తేలికపాటి భూములలో డక్‌ఫుట్ కల్టివేటరును ప్రథమ కృషి పరికరంగా కూడా ఉపయోగిస్తారు.

**కొలతలు :**

**బాతుకాలు / స్వీప్ రకపు టిల్లరు :**

| | | |
|---|---|---|
| స్వీప్‌ల సంఖ్య | – | 5 – 7 |
| పొడవు (మి.మీ.) | – | 1980 – 2310 |
| వెడల్పు (మి.మీ.) | – | 839 – 1150 |
| ఎత్తు (మి.మీ.) | – | 1000 – 1050 |
| బరువు (కేజి) | – | 200 – 300 |
| శక్తి ఆవశ్యకత (HP) | – | 25 – 50/18.75–37.5 ట్రాక్టరు |

**షవల్ రకపు టిల్లరు :**

| | | |
|---|---|---|
| టైన్‌ల సంఖ్య | – | 7 – 11 |
| సాలు వెడల్పు (మి.మీ.) | – | 1500 – 2400 |
| సాలు లోతు (మి.మీ.) | – | 175 – 225 |
| బరువు (కేజి) | – | 127 – 350 |
| శక్తి ఆవశ్యకత | – | 25–60/18.75–45 ట్రాక్టరు |

**ఉపయోగం :**

డక్‌ఫుట్ కల్టివేటరును దున్నుటకు, కలుపు నివారణకు భూమిలో తేమను నిలుపుటకు బాగుగా ఉపయోగిస్తారు. షవల్ టిల్లరును విత్తన మడి, అంతర కృషికి ఉపయోగిస్తారు.

**ధర :** రూ. 15,000 – 25,000

## 4.5. చక్రాల గుంటక





**రూపవర్ణన :**

ఇది ఒక ద్వితియ కృషి పరికరము. ఈ పరికరం రెండు గ్యాంగ్‌లను ఒకదాని వెనుక ఒకటిగా కలిగి ఉంటుంది. ముందు చక్రాలు మట్టిని బయటి వైపుకు వెనుక ఉన్నవి. మట్టిని లోపలికి పడేట్లుగా దున్నుతాయి. మట్టిని రెండు దిశలలో దున్నుట వలన పొలం దున్నకుండా వదిలి వేయడము అంటూ జరుగదు. ఇది ప్రథమ కృషిలో ఏర్పడు మట్టి గడ్డలను పగలగొట్టడానికి ఉపయోగిస్తాము.

**కొలతలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | - | 1980 - 2260 |
| వెడల్పు (మి.మీ.) | - | 1150 - 1900 |
| ఎత్తు (మి.మీ.) | - | 1143 - 1350 |
| చక్రాల సంఖ్య | - | 10 - 16 |
| చక్రపు వ్యాసం | - | 57 - 600 |
| బరువు | - | 330 - 490 |
| సామర్థ్యము | - | 2.5 |
| శక్తి ఆవశ్యకత | - | 20-60/15-45 ట్రాక్టరు |

**ఉపయోగం :**

ఇది ప్రథమ కృషిలో ఏర్పడు మట్టిగడ్డలను పగలకొట్టి సరైన విత&తన మడి తయారు చేయుటకు ఉపయోగిస్తాము.

**ధర :** రూ. 25,000 - 60,000

## 4.6. భ్రమణ నాగలి






**రూపవర్ణన :**

ఈ భ్రమణ నాగలికి ఇనుప చట్టము, 3–పాయింట్ల లింకు, rotary shaft / భ్రమణ ఇరుసు దీనిపై బ్లేడులు, గేర్ బాక్సు మొదలైన భాగాలు ఉంటాయి. దీన్ని ప్రథమ కృషి మరియు ద్వితియ కృషిలో వాడుతారు. అలాగే దుక్కికి దమ్ము చేయడానికి అనుగుణంగా నిర్మాణం ఉంటుంది. దీనితో ఒక్కమారు దున్నినంతనే నాణ్యమైన విత్తన మడి తయారవుతుంది. గడ్డి మొదళ్ళు మరియు ఎరువును సమర్థంగా పొలంలో కలపవచ్చు. దీనియొక్క బ్లేడులు L - ఆకారంలో మిడియం కార్బన్ స్టీలు / అల్లామ్ స్టీలుతో చాలా గట్టిగా తయారు చేయబడి ఉంటాయి. దీని పరిమాణాన్ని బట్టి శక్తి ఆవశ్యకత మారుతూ ఉంటుంది.

**కొలతలు :**

| | | |
|---|---|---|
| బరువు | - | 230 – 310 |
| సాలు లోతు (మి.మీ.) | - | 80 – 100 |
| సాలు వెడల్పు (మి.మీ.) | - | 1200 – 1720 |
| సామర్థ్యము | - | 0.38 – 05 |
| శక్తి ఆవశ్యకత | - | 35–65 HP ట్రాక్టరు (పరికర సైజు ప్రకారం) |

**ఉపయోగం :**

దీనిని ప్రథమ మరియు ద్వితీయ కృషికి ఉపయోగిస్తారు. దీని సహాయంతో దమ్ము కూడా చేసుకోవచ్చు.

**ధర :** రూ. 70,000 – 1,00,000

## 4.7. వరి చక్రాల గుంటక



**రూపవర్ణన :**

ఈ గుంటకను వరి పొలాలలో దమ్ము చేయుటకు ఉపయోగిస్తారు. దీనికి చదరపు చట్టము, రెండు వరుసలలో ఇనుప చక్రాలు మొదలైన భాగాలు ఉంటాయి. ఇది 3-పాయింట్ల లింకు ద్వారా ట్రాక్టరుకు తగిలించబడి వనుకవైపు పలకమాను కలిగి దీని ద్వారా నేలను సమముగా చేయుటకు అవకాశం కలిగివుండును.

**కొలతలు :**

| | | |
|---|---|---|
| గ్యాంగుల సంఖ్య | - | 02 |
| గ్యాంగు బోల్ట్ | - | 1" చదరపు కడ్డీ |
| చక్రాల మధ్య దూరం (మి.మీ.) | - | 152 |
| చక్రాల సంఖ్య | - | 16 |
| చక్రము వ్యాసం (మి.మీ.) | - | 508 |
| చక్రపు రకము (మి.మీ.) | - | సాదా |
| సాలు వెడల్పు (మి.మీ.) | - | అనుగుణంగా |
| మొత్తం బరువు (కేజి) | - | 262 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి.) | - | 40 - 45 |

**ఉపయోగం :**

దీని ద్వారా వరి పొలాలలో దమ్ము చాలా మృదువుగా, వేగవంతముగా సఫలమవుతుంది.

**ధర :** రూ. 20,000/-

## 4.8. ట్రాక్టరు ఆధారిత బోదె పరికరం



**రూపవర్ణన :**

ఈ బోదె పరికరము మైల్డ్ స్టీల్ యాంగిల్‌తో తయారు చేయబడిన చట్టము, 3-పాయింట్ల లింకు, ∧ ఆకారంలో ఉన్న రెండు రెక్కలు కలిగివుంటుంది. ఈ రెండు రెక్కల మధ్య దూరము సవరించే విధముగా ఉండి సవరణకు తగిన బోదెలు ఏర్పడుతాయి. సాధారణంగా దీనిని దున్నిన భూములలో బోదెల కోసము ఉపయోగిస్తాము.

**కొలతలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | - | 1200 |
| వెడల్పు (మి.మీ.) | - | 810 |
| ఎత్తు (మి.మీ.) | - | 1000 |
| బోదెల సంఖ్య | - | 01 |
| సామర్థ్యము(హె/గంట) | - | 0.3 - 04 |
| బరువు (కేజి) | - | 53 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాట్) | - | 35/26.25 ట్రాక్టరు |

**ఉపయోగం :**

దీని ద్వారా పొలంలో బోదెలు చేయడానికి ఉపయోగపడును.

**ధర :**

రూ. 20,000/-

# 5. విత్తన - ఎరువు వేయు ఉపకరణములు

5.1. విత్తన - ఎరువు గొర్రు

5.2. శూన్య - దుక్కి గొర్రు

5.3. పట్టి - దుక్కి గొర్రు

5.4. ట్రాక్టరు ఆధారిత వరి విత్తు పరికరము

5.5. విత్తన - ఎరువు జోడి గొర్రు

5.6. బోదెలపై విత్తు పరికరము

5.7. చెఱకు కత్తిరించు నాటు పరికరము

5.8. స్వయం - ఆధారిత వరినారు నటు పరికరము

5.9. కూరగాయల నారు నాటు పరికరము

## 5.1. విత్తన - ఎరువు గొర్రు






**రూపవర్ణన :**

ఈ విత్తన – ఎరువు గొర్రు, విత్తన డబ్బా, ఎరువు డబ్బా, విత్తనం, ఎరువును క్రమ పద్ధతిలో పంపించు సామాగ్రి, విత్తన గొట్టాలు శక్తినందించు చక్రము మొదలైన భాగాలను కలిగివుంటుంది. చక్రము భూమిపై ముందుకు కదులుతూ ఉన్నపుడు దాని నుంచి కదలిక విత్తనం ఎరువును క్రమ పద్ధతిలో పంపించు సామాగ్రికి అందడం వలన, డబ్బాల నుంచి విత్తనం, ఎరువు భూమిలోనికి విత్తన గొట్టాల ద్వారా చాళ్ళలో జారవిడవబడుతాయి. అలాగే ఈ సామాగ్రిని ముందుకు, వెనుకకు కదలించడం వలన విత్తనం, ఎరువు మోతాదును నియంత్రించవచ్చు.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | - | 1940 – 2310 |
| వెడల్పు (మి.మీ.) | - | 970 – 1560 |
| ఎత్తు (మి.మీ.) | - | 1070 – 1350 |
| విత్తన–ఎరువును క్రమపద్ధతిలో పంపించు సామాగ్రి | - | ఫ్లూటడ్ రోలరు |
| సాళ్ళ సంఖ్య | - | 9 – 13 |
| విత్తన డబ్బా సామర్థ్యం (సెం.మీ.$^{3}$) | - | 66241 – 10308 |
| రసాయనిక ఎరువు డబ్బా సామర్థ్యం (సెం.మీ.3) | - | 63310 – 10141 |
| బరువు (కేజి) | - | 224 – 328 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాట్) | - | 35/26.25 ట్రాక్టరు |

**ఉపయోగం :**

తయారుగా ఉన్న పొలములో ఈ విత్తన – ఎరువు గొర్రుతో గోధుమ, పప్పు ధాన్యాలను విత్తుకోవచ్చు. ఈ గొర్రుతో ఒకేమారు విత్తనాన్ని, రసాయనిక ఎరువును పొలములో వేసుకోవచ్చు.

**ధర :** రూ. 35,000/–

## 5.2. శూన్య దుక్కి గొర్రు



**రూపవర్ణన :**

శూన్య దుక్కి గొర్రు, చట్టము / ఫ్రేమ్, విత్తన డబ్బా, ఎరువు డబ్బా, విత్తనం - ఎరువును క్రమపద్ధతిలో పంపించు సామగ్రి, విత్తన గొట్టాలు, శక్తినిచ్చు చక్రము మొదలైన భాగాలను కలిగి ఉంటుంది. దీనియొక్క చట్టము మైల్డ్ స్టీలుతో " □ " ఆకారంలో తయారు చేయబడి ఉంటుంది. దీని కొయ్యల / టైన్స్ మధ్య దూరాన్ని పంటననుసరించి సవరించుకోవచ్చు. దీనితో సన్నని విత్తన సాళ్ళను మాత్రమే తయారు చేసుకోవచ్చు. అందువలన దీనికి ఎటువంటి దుక్కి అవసరము లేదు. గడ్డలు ఏర్పరచుదు కాబట్టి శక్తి ఆవశ్యకత చాలా తగ్గుతుంది.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | - | 1960 - 2310 |
| వెడల్పు (మి.మీ.) | - | 970 - 1560 |
| ఎత్తు (మి.మీ.) | - | 1070 - 1350 |
| విత్తనమును క్రమపద్ధతిలో పంపించు సామగ్రి | : | ఫ్లూటడ్ రోలరు |
| ఎరువును క్రమపద్ధతిలో పంపించు సామగ్రి | : | సవరణ ప్రవేశ మార్గము, కవ్వము |
| శక్తి సరఫరా | - | చైన్ మరియు స్ప్రాకెట్లు |
| సాళ్ళ సంఖ్య | - | 9 - 13 |
| సాళ్ళు తెరచునది | - | తిరగేసిన - T రకము |
| విత్తన డబ్బా సామర్థ్యం (సెం.మీ.)$^3$ | - | 66241 - 10308 |
| ఎరువు డబ్బా సామర్థ్యం (సెం.మీ.)$^3$ | - | 63310 - 10141 |
| బరువు (కేజి) | - | 35/26.25 ట్రాక్టరు |

**ఉపయోగం :**

వరి పొలంలో గోధుమలను విత్తకోవడానికి ఉపయోగిస్తారు. వరి మడిలో ఎటువంటి దుక్కి చేసుకోకుండానే ఈ పరికరంతో సన్నని సాళ్ళను తెరచి అందులో విత్తనం, ఎరువు వేసుకోవచ్చు. మట్టిని ఎక్కువ లోతు దున్నడం కానీ, పైకి లేవడం కానీ ఉండదు. కనుక మట్టి గడ్డలు ఏర్పడవు. దీనివలన శక్తి వినియోగం చాలా తగ్గుతుంది.

**ధర :** రూ. 35000/-

### 5.3. పట్టి - దుక్కి గొర్రు



**రూపవర్ణన :**

పట్టి దుక్కి గొర్రు అనేది భ్రమణ పరికరాన్ని ముందుపక్క అమర్చిన విత్తన - ఎరువు గొర్రు భ్రమణ పరికరం పై ఉన్న 'C రకపు బ్లేడులు మాత్రమే 75 మి.మీ.ల వెడల్పు పట్టిల సాళ్ళను ఏర్పరుస్తుంది. ఈ విధంగా 40% భూమి మాత్రమే పట్టిల రూపంలో దున్నబడుతుంది. మిగిలిన భూమి దున్నకుండా వదిలివేయబడుతుంది. ఈ పరికరం వలన దున్నడం, విత్తడం ఏకకాలంలో జరుగుతుంది. భ్రమణ పరికరానికి ట్రాక్టరు పి.టి.ఓ. నుంచి శక్తి అందుతుంది.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | - | 1960 - 2310 |
| వెడల్పు (మి.మీ.) | - | 1970 - 1560 |
| ఎత్తు (మి.మీ.) | - | 1070 - 1350 |
| విత్తన పంపిణీ | - | ఫ్లూటెడ్ రోలరు |
| ఎరువు మోతాదు నియంత్రకము | - | కవ్వము / అజెటేటరు |
| శక్తి పంపిణీ | - | చైను మరియు స్ప్రాకెట్లు |
| సాళ్ళను తెరుచునది | - | ⊥ రకము / ఉల్టా - పల్టా షవల్ |
| రోటరీ షాఫ్ట్/భ్రమణ ఇరుసుపై | | |
| ఫ్లాంజల సంఖ్య | - | 9 - 11 |
| ఫ్లాంజలపై బ్లేడులు | - | 6 |
| బ్లేడు రకము | - | ' C' రకము |
| బ్లేడు చేపని వెడల్పు (మి.మీ.) | - | 75 |
| సాళ్ళు తెరుచునది | - | 9 - |

| | | |
|---|---|---|
| సైజ్ ఆఫ్ షీడ్ షాఫ్ట్ | - | 16 - 19 |
| ఫ్లూట్‌ల సంఖ్య సైజు | - | 9-11/42.7-49.2 |
| విత్తన సామర్థ్యం (సెం.మీ.)³ | - | 63310 - 10141 |
| భూమి చక్రపు వ్యాసపు (మి.మీ.) | - | 390 - 450 |
| బరువు (కేజి) | - | 220 - 330 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాట్) | - | 34-35/26.25-33.75 ట్రాక్టర్ |

**ఉపయోగం :**

ఈ పరికరం చేత వరి పొలంలో నేరుగా గోధుమ విత్తుకోవచ్చు. దీనివలన 50-60 శాతం, ఇంధనము 65-75 శాతం సమయం పొదుపు కాబడతాయి. సరైన సమయంలో విత్తడం వలన పంట దిగుబడి పెరుగుతుంది.

**ధర :** రూ. 50,000/-

## 5.4. ట్రాక్టరు ఆధారిత వరి విత్తు పరికరం



**రూపవర్ణన :**

ఈ పరికరం చేత మెట్ట భూములలో వరిని నేరుగా విత్తుకోవచ్చు. ఈ పరికరానికి, విత్తన డబ్బా, భూమి చక్రము, కొయ్యమును / లెవలరు, క్లచ్ కడ్డీ, చట్టము, ఫ్రేమ్, విత్తనాన్ని క్రమపద్ధతిలో పంపించు సామగ్రి, టిల్లరు షవల్ మొదలైన భాగాలు వున్నాయి. నిలువు పళ్ళానికి అమర్చిన చెమ్చాలు / స్పూనులు విత్తనాలను తీసుకుని విత్తన గొట్టాలలో వదులుతాయి. పళ్ళాలు తిరుగుతూవుంటే చెమ్చాలు విత్తనాలను సేకరిస్తూ ఉంటాయి.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు×వెడల్పు×ఎత్తు (మీ.) | - | 2.25×1.1×1.1 |
| బరువు (కేజి) | - | 390 |
| వరుసల సంఖ్య | - | 9 |
| శక్తి సరఫరా | - | చైన్ మరియు స్ప్రాకటు |
| విత్తనాన్ని క్రమపద్ధతిలో పంపించు సామగ్రి | - | చెమ్చాలు / స్పూనులు |
| విత్తన డబ్బా సామర్థ్యం (కి.గ్రా) | - | 48 |
| సాళ్ళు తెరచునది | - | ఉల్టా – పల్టా షవల్ |
| విత్తన మోతాదు (కి.గ్రా/హె) | - | 45 |
| పని వెడల్పు (మి.మీ.) | - | 1830 |
| పని లోతు (మి.మీ.) | - | 25–35 |
| పని వేగం (కి.మీ./గంట) | - | 3.0 |
| సామర్థ్యం | - | 75% / 0.68 హె/గంట |
| ఇంధన ఖర్చు (లీ) | - | 4.5 |
| మానవ పనిగంటలు | - | 14.5 / హె. |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాటు) | - | 30/22.50 ట్రాక్టరు |

**ఉపయోగం :**

మెట్ట భూములలో (తడిలేని / దుక్కిలో) వరి విత్తనాలను నేరుగా భూమిలో విత్తుకోవచ్చు.

**ధర :**

రూ. 50,000/–

## 5.5. విత్తన - ఎరువు జోడి గొర్రు




**రూపవర్ణన :**

ఈ గొర్రు పరికరాన్ని లావు విత్తనాలు / పెద్ద పరిమాణము గింజలను ఎత్తుకోవడానికీ వీలుగా నిర్మించారు. దీనిలో వాలు తలంలో బిగించిన గుంతల పళ్ళెము విత్తనాలను తీసుకొని విత్తన గొట్టంలో జారవిడుస్తుంది. దీనివలన సాళ్ళకు, సాళ్ళకు మధ్య దూరము మరియు విత్తనానికీ విత్తనానికీ మధ్య దూరం లభిస్తుంది. దీనిని ఉపయోగించి '6' వరుసలలో విత్తుకోవచ్చు. సాళ్ళకు సాళ్ళకు మధ్య దూరాన్ని విత్తనానికీ మధ్య దూరాన్ని పంటకనుకూలంగా సవరించవచ్చు.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | – | 970 |
| వెడల్పు (మి.మీ.) | – | 2350 |
| ఎత్తు (మి.మీ.) | – | 1120 |
| సాళ్ళు (వరుసల సంఖ్య) | – | 6 గరిష్ఠము |
| విత్తన మోతాదు నియంత్రకము | – | గుంతలవాగు పళ్లెము |
| ఎరువు మోతాదు నియంత్రణ | – | సవర ప్రవేశ మార్గము కవ్వము. |
| సాళ్ళు తెరుచునది | – | ఉల్టా – పల్టా షవల్ |
| విత్తన డబ్బా సామర్థ్యం (కేజి) | – | 10 నుంచి 20 కేజీ (వివిధ రకాల గింజలు) |
| శక్తి పంపిణీ | – | గొలుసు బెవల్‌గేరులు (స్ప్రాకట్లు) |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కి.వా) | – | 35/26.25 ట్రాక్టరు |

**ఉపయోగం :**

ఈ పరికరం ఉపయోగించి పెద్ద గింజల పంటలైన మొక్కజొన్న, చిక్కుడు, వేరుశనగ, పత్తి విత్తనాలను విత్తవచ్చు.

**ధర :** రూ. 65,000/–

## 5.6. బోదెలపై ఎత్తైన మడి ఎత్తు పరికరము



**రూపవర్ణన :**

ఈ పరికరం చట్రము, విత్తన డబ్బా, ఎరువు డబ్బా బోదె తయారీ భాగము, శక్తి చక్రము మొదలైన భాగాలను కలిగి ఉంటుంది. చట్టము మైల్డ్ స్టీల్‌తో తయారీ చేయబడి ఉంటుంది. బోదె తయారీ భాగము రెక్కలు కర్రు మొన నిర్మాణంలో ఉండి రెక్కల మధ్య దూరాన్ని సవరించు వీలును కలిగి ఉంటుంది. కర్రుమొన మీడియమ్ కార్బన్ స్టీలు/అల్లామ్ స్టీలుతో గట్టిగా తయారు చేయబడి ఉంటుంది. ఈ పరికరం రెండు బోదెలను ఏర్పాటు చేయగలదు. అలాగే ఒక్కొక్క బోదెపై 2 లేదా 3 వరుసలో గోధుమలను విత్తుతుంది.

విత్తన మోతాదు నియంత్రణ సామాగ్రి

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | – | 2850 |
| వెడల్పు (మి.మీ.) | – | 1700 |
| ఎత్తు (మి.మీ.) | – | 1440 |
| విత్తన మోతాదు నియంత్రణకము | – | గుంతలు కలిగినా నిలువు చక్రపు పళ్లెము. |
| ఎరువును విత్తన మోతాదు నియంత్రనము | – | గుంతలు కలిగిన నిలువు. |
| విత్తన మోతాదు నియంత్రకము | | |
| శక్తి పంపిణీ | – | చైను మరియు స్ప్రాకెట్టు |
| సాళ్ళు తెరుచు భాగము | – | బోదె పరికరము |
| బోదెపై విత్తే సాళ్ళ సంఖ్య | – | 2–3 |
| బరువు (కేజీ) | – | 400 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి/కి.వా) | – | 35/26.25 ఎక్కువ గల ట్రాక్టరు |

**ఉపయోగం :**

ఈ పరికరం ఏకకాలంలో బోదెలు చేస్తూ గోధుమ, మొక్కజొన్న, బఠాణీ విత్తనాలు మరియు కూరగాయలు విత్తనాలును విత్తుతుంది.

**ధర :** రూ. 40,000/–

## 5.7. చెఱుకు కత్తిరించి నాటు యంత్రం

**రూపవర్ణన :**

ఇది చెఱుకు ముక్కలుగా కత్తిరించు విభాగము, సాళ్ళలలో ముక్కలు నాటు విభాగము మరియు ఎరువు, రసాయనాలను ముక్కలతోపాటు నేలలో విడుచు భాగాలను కలిగి ఉంటుంది. దీనికి రెండు చక్రాలు ఉండి రవాణాకు మరియు పొలములో పరికరం బరువును మోయుటకు ఉపయోగపడుతుంది. చెఱుకును "అడుగు" ముక్కలుగా కత్తిరించి, కొనలకు రసాయనిక మందులను పూయు పనులు మరియు ఈ ముక్కలను సాళ్ళలలో ఉంచి రసాయనిక మందులను విడుచుట మొదలైన పనులను ఈ పరికరమే స్వయంగా నిర్వహిస్తుంది. విత్తిన తరువాత పొలాన్ని సమంగా చేయడానికి యంత్రం వెనుక పళ్ళమాను బిగించి ఉంటుంది. ఈ యంత్రం పని ట్రాక్టరు యొక్క (పి.టి.ఏ.) షాఫ్ట్ సహాయంతో నడుస్తుంది.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | – | 213 |
| వెడల్పు (మి.మీ.) | – | 2030 |
| ఎత్తు (మి.మీ.) | – | 2135 |
| వరుసల సంఖ్య | – | 2 |
| వరుసల మధ్యదూరం (మి.మీ.) | – | 600–750 |
| ముక్కలు కత్తిరించు పద్ధతి | – | ఆటోమాటిక్ |
| విత్తుట / విత్తు విధము | – | సాధారణ పద్ధతి 50 మి.మి. ఒకదానిపై ఒకటి |
| సామర్థ్యం (హె/రో) | – | 2–24 |
| ఎరువు డబ్బా సామర్థ్యం (కేజి) | – | 50 |
| విత్తనాలడబ్బా సామర్థ్యం (కేజి) | – | 400 |
| మందు డబ్బా సామర్థ్యం (లీ) | – | 100 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాట్) | – | 35–50/26.25–37.50 ట్రాక్టరు. |

**ఉపయోగం :**

ఈ పరికరాన్ని ఉపయోగించి కొలత ప్రకారము చెఱుకును ముక్కలుగా కత్తిరించి సాళ్ళలలో విత్తుకోవచ్చు. అంతేగాక ఎరువులకు రసాయనాలను సాళ్ళలలో వేయవచ్చు.

**ధర :** రూ. 1,00,000/–

## 5.8. స్వయం ఆధారిత వరినారు నాటు పరికరము





**రూపవర్ణన :**

ఈ పరికరము ఆరు వరుసలలో వరినారు నాటుతుంది. నారు మడిని దేశీ పద్ధతిలో కాకుండా ప్రత్యేక పద్ధతిలో తయారు చేసుకోవాలి. మట్టితోపాటు నారు ఉండేటట్లు కింద ప్లాస్టిక్ కాగితాలుపై మడి తయారు చేయాలి. నిర్ణీత సమయానికి నారుమడి ముక్కలుగా చేసి పరికరపు తట్టలలో సర్దుకోవాలి. దీనిని నడుపుటకు ముందువైపు పీఠము, దానికి ఇరువైపులా సహాయకుల పీఠలు ఉంటాయి. వెనుకవైపు నాట్లు జరుగుతూ ఉంటాయి. కుదురికి కుదురుకి మధ్య దూరాన్ని కుదురులో పిలకల సంఖ్యను; నాటే లోతును మార్చుకోవచ్చు. కాని లోతును నిర్ణయించిన తరువాత అదే లోతులో పని జరుగుతుంది. సాళ్ళ మధ్య దూరము 300 మి.మీ.లుగను, కుదురుకి కుదురుకి మధ్య 5 రకాలతో (సెట్టింగ్) 120–220 మి.మీ. వరకు లోతు 15–45 మి.మీ. వరకు మార్చుకోవచ్చు. ఈ వాహనానికి పవర్ స్టీరింగ్ కలదు. కొన్ని రకాలు నడుపుతూ పని చేయించే నిర్మాణాలలో దొరుకుతాయి. దీనికి 12 అశ్వశ్తి గల పెట్రోలుతో నడిచే యంత్రం ఉంటుంది.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | – | 3020 |
| వెడల్పు (మి.మీ.) | – | 2140 |
| ఎత్తు (మి.మీ.) | – | 1530 |
| బరువు (కేజి) | – | 570 |
| యంత్ర రకము | – | 12 హెచ్.పి., పెట్రోలు యంత్రం, 1800 ఆర్.పి.యం. |
| స్టీరింగు | – | పవరు స్టీరింగు |
| Starting method | – | Electric |
| నాటే సరళి | – | |
| వరుసల సంఖ్య | – | 6 |
| నాటు వెడల్పు (సెం.మీ.) | – | 30 |
| వరి నాటు వేగం(మీ./క్షణము) | – | 0.24–1.3 |

**ఉపయోగం :** నారుమడిని ముక్కలుగా నాటుటకు ఉపయోగిస్తారు.

**ధర :** రూ. 4–6 లక్షలు.

## 5.9. కూరగాయల నారు నాటు పరికరము



**రూపవర్ణన :**

ఈ పరికరానికి నారు తట్టలు, నాటేవారికి పీఠము (సీటు), సాళ్ళ తెరుచునది కంపాక్షన్ చక్రములు, ఫింగర్‌గైడ్ టన్నెల్ మొదలైన భాగములు ఉండును. పిక్కింగ్ పోర్క్‌లను స్ప్రింగ్ సాయముతో పనిచేయు రబ్బరు ఫ్లాపర్స్ అమర్చబడి ఉండును. అవి గొట్టంలోనికి వెళ్ళడానికి ముందే తెరుచుకొనును. ఆ తరువాత మూసుకొనును.

ఈ ఫ్లాపర్స్ కింది భాగములో మళ్ళీ తెరుచుకొనును. దీనితో నారు సాళ్ళలోనికి విడవబడుతుంది. వాలు వంపు చక్రములు మట్టిని నారు చుట్టూ గట్టిగా చేయును. ఇద్దరు మనుష్యులు ఒకొక్కరు ఒకొక్క వరుసలో నారును ఫ్లాపర్స్‌లోనికి వేయడానికి ఉందురు. నారు యొక్క వేరు భాగాన్ని విత్తేవాడి వైపుకు కూర్చోపెట్టాలి.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | – | 1850 |
| వెడల్పు (మి.మీ.) | – | 1520 |
| ఎత్తు (మి.మీ.) | – | 1160 |
| వరుసల సంఖ్య | – | 2 |
| పిక్కర్ చక్రము రకం | – | పిక్కర్ చక్రపు రకం |
| పిక్కర్ రకాలు | – | రబ్బరు |
| వరుస దూరము (మి.మీ.) | – | 600 |
| క్రిందటి చక్రపు వ్యాసం (మి.మీ.) | – | 520 |
| యంత్రము బరువు (కేజి) | – | 225 |
| నిటీ సౌలభ్యత | – | రెండు నాజిల్స్ |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి.) | – | 35/26.25 ట్రాక్టరు |
| పిక్కింగ్ వరుసల వేళ్ళ | – | 10 |

**ఉపయోగం :**

ఈ పరికరము వంగ, గోబి, మిరప, టమోట మొదలైన కూరగాయలు నారు నాటుటకు ఉపయోగపడును.

**ధర :** రూ. 35,000 – 40,000/–

# ౬. అంతర కృషి

6.1. డ్రయి ల్యాండ్ పెగ్ వీడర్ / మెరక నేల పండ్ల చక్రాల దంతి

6.2. 3-కర్రల చేతి దంతి

6.3. కోనో వీడర్ / శ్రీ వరి దంతి / ఖండన శంకు దంతి

6.4. పవర్ టిల్లర్ ఆధారిత స్వీప్ టైన్ కల్టివేటర్

6.5. స్వయం ఆధారిత దంతి

6.6. శక్తి ఛోదక భ్రమణ దంతి.

## 6.1. మెరక నేలల పళ్ళ చక్రాల దంతి



**సంక్షిప్త వర్ణన :**

ఈ దంతికి ముందు భాగంలో రెండు పళ్ళ చక్రాలను ఒకేమారు తిరుగునట్లుగా అమర్చి ఉంటుంది. వీటి వెనుక V ఆకారపు బ్లేడును కలిగివుంటుంది. ఈ భాగం మొత్తం రెండు సన్నని గొట్టాలకు అతికించబడి పైభాగంలో హ్యాండిల్ (చేతిపిడి) ను కలిగి ఉంటుంది. ఈ పరికరం మొత్తం మైల్డ్ స్టీలుతో తయారు చేయబడినది. V ఆకారపు బ్లేడు ఎత్తును, హ్యాండిల్ ఎత్తును అవసరానికనుగుణంగా మార్చుకోవచ్చు. ఈ పరికరాన్ని పంట వరుసల మధ్య చేతితో బలంగా నడిపించటం (కదిలించడం) ద్వారా కలుపుమొక్కలను వేర్లతో సహా పీకి వేయుటకు అవకాశం కలుగుతుంది.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| మొత్తం పొడవు (మి.మీ.) | – | 1680 |
| మొత్తం వెడల్పు (మి.మీ.) | – | 590 |
| మొత్తం ఎత్తు (మి.మీ.) | – | 1080 |
| పళ్ళ చక్రపు వ్యాసం (మి.మీ.) | – | 220 |
| పని వెడల్పు (మి.మీ.) | – | 150 |
| బరువు (కేజి) | – | 8–10 |

**ఉపయోగం :**

ఈ పరికరం కూరగాయల తోటలలో, చెట్ల పొదులలో, ద్రాక్ష తోటలలో కలుపు తీయుటకు ఉపయోగపడుతుంది. అంతేకాకుండా మట్టి గడ్డలను పగులకొట్టడానికి కూడా ఉపయోగిస్తారు.

**ధర :** రూ. 800/–

## 6.2. వీల్ హ్యాండ్ హో /3 కర్రల చేతిదంతి





**సంక్షిప్త వర్ణన :**

ఈ పరికరం రైతుల చేత కలుపు తీయుటకు మరియు అంతర కృషికి విస్తృతంగా ఉపయోగించబడుతుంది. ఈ పరికరాన్ని పంట వరుసల మధ్య చేతితో ముందుకు, వెనుకకు పలుమార్లు బలంగా కదిలించడం ద్వారా కలుపు మొక్కలను వేర్లతో సహా పీకివేయుటకు అవకాశం కలుగుతుంది. పొడవైన హ్యాండిల్ (చేతిపిడి) ను ముందు భాగంలో 1 లేదా 2 చక్రాలను కలిగివుండి పలురకపు దంతి పనిమూట్లను మార్చుటకు వీలుగా నిర్మాణాన్ని కలిగివుంటుంది. సాధారణంగా ఈ పరికపు చట్టానికి సాదాబ్లేడు, ఉల్టా-పల్టా బ్లేడు, స్వీపు, V – బ్లేడు, చిన్న టిల్లరు, ప్రాజెండు హో, మొదలైనవి మారుస్తూ ఉంటారు. దంతి భాగాలను మీడియమ్ కార్బన్ స్టీలుతో 40–45 హెచ్.ఆర్.సి. వరకు గట్టి చేయబడి తయారు చేస్తారు. దంతి పనిముట్ల ఎత్తును, హ్యాండిల్ (పిడి) ఎతు&తను అవసరానికనుగుణంగా మార్చుకోవచ్చు.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| మొత్తం పొడవు (మి.మీ.) | – | 1400–1500 |
| మొత్తం వెడల్పు (మి.మీ.) | – | 450–500 |
| మొత్తం ఎత్తు (మి.మీ.) | – | 800–1000 |
| కొయ్యల సంఖ్య | – | 3 |
| చక్రపు వ్యాసం (మి.మీ.) | – | 200–600 |
| పని లోతు (మి.మీ.) | – | సుమారుగా 60 |
| బరువు (కేజి) | – | 4–12 |

**ఉపయోగం :**

ఈ దంతిను పంట వరుసల మధ్య కలుపు తీయుటకు ఉపయోగిస్తారు.

**ధర :** రూ. 1200/

## 6.3. శ్రీవరి మడి దంతి / కోనోవీడరు / ఖండనశంకువు దంతి



**సంక్షిప్త వర్ణన :**

ఈ దంతిని దమ్ము నేలలలో వరిమొక్కల మధ్య సాళ్ళలో కలుపు తీయుటకు ఉపయోగిసా&తరు. ఈ దంతికి రెండు భ్రమణ ఖండన శంకువులు, తెప్ప పలక, చట్టము, చేతిపిడి (హ్యాండిల్) భాగాలు ఉన్నాయి. ఖండన శంకులపై చిన్న చిన్న పట్టి రేకులు అతికించబడి ఉంటాయి. ఈ రెండు శంకులను ఒకదాని వెనుక ఒకటి వ్యతిరేక దిశలో అమర్చివుంటాయి. దమ్ము నేలలలో పనిముట్టు మునిగిపోకుండా తెప్పపలక అడ్డుకుంటుంది. 1 అంగుళం లోతు నేలపై భాగంలో ఈ పనిముట్టును ముందుకు తోసుకుంటూ వెళ్ళునపుడు కలుపు మొక్కలు పీకి వేయబడతయాయి / నలుగుతాయి.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| వెడల్పు (మి.మీ.) | - | 370 |
| ఎత్తు (మి.మీ.) | - | 1400 |
| ఛోదక రకం | - | మనవశక్తి |
| బరువు (కేజి) | - | 5 నుండి 6 |
| భ్రమణాల సంఖ్య | - | 2 |
| సామర్థ్యం (హె/రో) | - | 0.18 |

**ఉపయోగం :**

ఈ వరిమడి దంతి, వరి మొక్కల వరుసల మధ్య సమర్థవంతంగా కలుపు తీయుటకు ఉపయోగపడుతుంది.

**ధర :**

రూ. 1500/-

## 6.4. పవర్ టిల్లరు ఆధరిత స్వీపు టైను టిల్లరు



**సంక్షిప్త వర్ణన :**

మొక్కల మధ్య పవర్ టిల్లరు సులభముగా తిరుగు (ప్రవేశించు) పంటలైన సోయా చిక్కుడు, సజ్జ, పప్పుశనగ, బఠాణి మొదలైన పంటలలో కలుపు తీయుటకు ప్రత్యేకంగా ఈ పరికరాన్ని నిర్మించారు. తేలిక భూములలో సరైన లోతులో కలుపు తీయుటకు అనువుగా పరికరం వెనుకవైపు నియంత్రణా చక్రాన్ని బిగించి ఉంటుంది. చట్టము / ఫ్రేము, తగిలించు భాగము, పిడి / హ్యాండిల్, కొయ్యలు / టైను మొదలైన ముఖ్య భాగాలను కలిగివుంటుంది.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | – | 930 |
| వెడల్పు (మి.మీ.) | – | 1580 |
| ఎత్తు (మి.మీ.) | – | 1370 |
| బరువు (కేజి) | – | 40 |
| పని లోతు (మి.మీ.) | – | 50 |
| పని వెడల్పు (మి.మీ.) | – | 1350 |
| పని వేగం (కి.మీ./గంట) | – | 1.8–2.5 |
| ఇంధనపు ఖర్చు (లీ/గం॥) | – | 0.7–1.0 |
| పనిచేయు సామర్థ్యం(హె/గం॥) | – | 0.18–0.25 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాటు) | – | 5–8 /4.5–6.0 యంత్రము (5–8)/(4.5–6.0) |
| కలుపు తీయు సామర్థ్యము(%) | – | 50–60 |

**ఉపయోగం :**

సోయా చిక్కుడు, సజ్జ, పప్పుశనగ, బఠాణీ పంటలలో కలుపు తీయుటకు మరియు అంతర కృషికి ఈ పరికరాన్ని ఉపయోగించవచ్చు.

**ధర :** రూ. 15000/–

## 6.5. స్వయం ఆధారిత కలుపు తీయు యంత్రం



**రూప వర్ణన :**

ఇది ఒక డీజిల్ ఇంజనుతో నడుపబడు భ్రమణ దంతి. ఇది మూడు చక్రపు చట్టాలను కలిగి వాటిపై వ్యతిరేక దిశలో అమర్చిన వంపు బ్లేడులను, రవాణా చక్రాలు, లోతు నియంత్రణా చక్రాన్ని కలిగి ఉంటుంది. ఈ భ్రమణ దంతిచే ఒకేమారు 500 మి.మీ. వెడల్పున కలుపు తీయవచ్చు. ఈ యంత్రం వెనుక నడుస్తూ దీనిచేత పని చేయించుకోవాలి.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| రకము | - | స్వయం ఆధారితము |
| మొత్తం కొలతలు (పొ×వె×ఎ) | - | 2400×1750×400 (మి.మీ.) |
| బరువు | - | 200 (కేజి) |
| సామర్థ్యం | - | 1-1.2 హె/రోజు |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాటు) | - | 3-5/2.25-3.75 డీజల్/పెట్రోల్/కిరోసిన్ |

**ఉపయోగం :**

ఆళ్వారు గడ్డ / Kapioca, పత్తి, చెఱకు, మొక్కజొన్న, టమోట మరియు పప్పు ధాన్యాలులలో (వరుసల మధ్య 45 సెం.మీ. దూరము కలిగిన పంటలలో) కలుపు తీయుటకు ఉపయోగపడుతుంది. ఈ పరికరానికి స్వీపు బ్లేడులు, రిడ్జరు, ట్రాలీ మొదలైన పనిముట్లను కూడా మార్చుకోవచ్చు.

**ధర :**

రూ.60,000 - 70,000/-

## ౬.౬. శక్తి ఛోదక భ్రమణ దంతి



**రూప వర్ణన :**

ఇది ఒక స్వయం ఆధారిత పరికరము. దీనిని నడుపుటకు డీజిల్ / చమురు యంత్రాన్ని బిగించి ఉన్నది. ఇది భ్రమణక ఇరుసు / రోటరీషాఫ్ట్ కలిగి దానిపై టైనులను కలిగి వుంటుంది. దీనిని 180 డిగ్రీల కోణములో తిప్పుతూ నడపవచ్చు. పిడి / హ్యాండిల్ ఎత్తును సవరించుకోవచ్చు. అలాగే దీనితో దున్నే వెడల్పు మరియు లోతును కూడా మార్చుకోవచ్చు. ఈ పరికరము దంతితో సహా 8 రకాల పరికరాల పనిముట్లను కలిగి వున్నది. దీనితో మనిషి పిడిని పట్టుకుని నడుస్తూ పని చేయించుకోవాలి.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| దున్ను వెడల్పు (మి.మీ.) | – | 209 – 640 |
| దున్ను లోతు (మి.మీ.) | – | 50 – 60 |
| కొయ్యల సంఖ్య | – | 14 |
| భ్రమణక ఇరుసు వేగం (ఆర్.పి.యం.) | – | 700 Rotary tilling speed |
| ఇరుసు వెడల్పు (మి.మీ.) | – | 327 Axle width |
| బరువు (కేజి) | – | 110 (దంతి లేకుండా) |

**ఉపయోగం :**

దీనిని నేల తయారీకి, కలుపు నివారణకు ఉపయోగిస్తారు.

**ధర :**

రూ. 58,000/-

## 7.0. సస్యరక్షణా ఉపకరణములు

7.1. న్యాప్ - శాక్ పిచికారీ పరికరము

7.2. శక్తి ఛోదక న్యాప్ - శాక్ పిచికారి పరికరము

7.3. ట్రాక్టరు ఆధారిత (భూమ్ స్ప్రేయర్) గొట్టపు పిచికారి పరికరము

7.4. స్వయం ఆధారిత (హైక్లియరిన్స్ స్ప్రేయర్) ఎత్తైన పిచికారి యంత్రం

7.5. ఏరో బ్లాస్ట్ పిచికారి పరికరం

## 7.1. న్యాప్ శాక్ పిచికారీ పరికరము / పనిముట్టు



**సంక్షిప్త వర్ణన :**

ఈ పనిముట్టుకు పంపు, గాలిగడి, ట్యాంకు (తొట్టి) లోనే బిగించబడి ఉంటాయి. ఒక చేతితో పంపును పని చేయించు విధంగా, మరొక చేతితో పిచికారీ చేయునట్లుగా ఉంటుంది. పంపును నిరంతరంగా నడిపితే పిచికారీ ద్రవము ఒకే వత్తిడితో బయటకు వస్తుంది.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| తొట్టి / ట్యాంకు సామర్థ్యం (లీ) | - | 9-22.5 |
| పంపు సిలిండరు లోపలి వ్యాసం | - | 39-42 |
| పంపు సిలిండర్ల సంఖ్య | - | ఒకటి |
| పీడన / గాలి గది సామర్థ్యం (మి.లీ.) | - | 572-660 |
| మందు వెలుపలికి వచ్చు మార్గము | - | ఒకటి |
| టైప్ ఆఫ్ డెలివరీ స్పౌట్ | - | త్రెడెడ్ |
| కట్ ఆఫ్ వాల్యు ప్యాసెజ్ వ్యాసం (మి.మీ.) | - | 5 |
| లాన్స్ పొడవు (మి.మీ.) | - | 725 |
| నాజిల్ రకము | - | హాలోకోన్ / బోలు శంకువు |
| పిచికారి కోణము | - | $78^0$ |
| సైజ్ ఆఫ్ ఫిల్లింగ్ హోల్ (మి.మీ.) | - | 94.9 |
| పంపు విడుదల (మి.మీ./ని) | - | 610-896 |

**ఉపయోగం :**

పంట పొలాలు, చిన్న చెట్లపై, పొదలపై రసాయన మందులను పిచికారీ చేయుటకు ఉపయోగిస్తారు.

**ధర :** రూ. 2,500/-

## 7.2. శక్తి చోదక న్యాప్ శాక్ పిచికారీ పరికరము



**సంక్షిప్త వర్ణన :**

ఈ పరికరము రెండు ప్లాస్టిక్ ట్యాంకులను, (ఒక తొట్టిలో మందు, ఇంకొక తొట్టిలో ఇంధనం) యంత్రాన్ని, పంపు, చట్టము, పిచికారీ గొట్టము మొదలైన భాగాలను కలిగివుంటుంది. ఇది 35 సి.సి. పెట్రోలు ఇంజన్ని కలిగివుండి దానికి బిగించబడిన ఒక ఫ్యానును కలిగి ఉంటుంది. ఈ ఫ్యాను ద్వారా అధిక వేగవంతమైన గాలి, ప్రవాహం వెలువడి పిచికారీ గొట్టాలలో రసాయనిక ద్రవ మందులను గ్రహించి పంట పొలాలపై పిచికారీ చేస్తుంది. పిచికారీ ద్రవ పరిమాణాన్ని, గాలి తీవ్రతను సవరించుకొను నిర్మాణం ఉంటుంది. ఈ పరికరాన్ని పొడి మందులను చల్లుటకు మరియు యు.ఎల్.వి. పిచికారీ పద్ధతిని అనుసరించుటకు వీలుగా మార్చుకోవచ్చు.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | – | 460 |
| వెడల్పు (మి.మీ.) | – | 210 |
| ఎత్తు (మి.మీ.) | – | 540 |
| బరువు (కేజి) | – | 9–11 |
| ట్యాంకుల సంఖ్య | – | 2 |
| ఎయిర్ వెలాసిటీ ఎట్ అవుట్ లెట్ (మీ/సె) | – | 65–75/వెలపలి మార్గం వద్ద గాలివేగం మీ/సె–65–65 |
| సామర్థ్యం (హె/గం॥) | – | 2–3 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాట్) | – | 1.2/0.9 పెట్రోలు, మరియు పెట్రోలు / కిరోసిన్ |

**ఉపయోగం :**

ఇది రసాయనిక పురుగు మందులు, కలుపు మందులను వరి, పండ్ల తోటలు, కూరగాయల పొలాలపై పిచికారీ చేయుటకు ఉపయోగపడుతుంది. దీనిని రసాయనిక మందులను ద్రవ మరియు పొడి రూపాలో పిచికారీ చేయుటకు ఉపయోగిస్తారు.

**ధర :** రూ. 7,000/–

## 7.3. ట్రాక్టరు ఆధారిత భూమ్ / గొట్టపు పిచికారీ పరికరము



**సంక్షిప్త వర్ణన :**

ఈ పరికరము ట్రాక్టరుచే నడుపబడుతున్నందున చక్రాలకు అడ్డు రాకుండా విత్తనాలను విత్తుకోవాలి. నాజిళ్ళ గొట్టాన్ని పంట రకానికి తగ్గట్టుగా తక్కువ ఎత్తులో లేదా ఎక్కువ ఎత్తులో బిగించుకునే సౌకర్యం కలదు. దీని పంపు, ట్రాక్టరు మొక్క పి.టి.వో. షాఫ్టు నుంచి శక్తిని గ్రహిస్తుంది. దీని తొట్టె ఫైబర్ గ్లాసు లేదా ప్లాస్టిక్‌తో తయారు చేయబడినది. పంపు, పీడనం కొలుచు పనిముట్టు, గాలిగది, నాజిళ్ళ గొట్టము, నాజిళ్ళు, పీడన నియంత్రణ పనిముట్టు మొదలైన భాగాలను కలిగి ఉండును. పరికరపు నిర్మాణము ట్రాక్టరు 3–పాయింట్ల లింకులకు అనువుగా ఉంటుంది. దీనిని అధిక పీడనము, అధిక పరిమణ మందు అవసరమైన చోట ఉపయోగిస్తారు. సాధారణముగా నాజిళ్ళ సంఖ్య 20 దాకా ఉంటుంది.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | – | 6340 |
| వెడల్పు (మి.మీ.) | – | 1290 |
| ఎత్తు (మి.మీ.) | – | 1570 |
| తొట్టి / ట్యాంకు సామర్థ్యం (లీ) | – | 400 |
| బరువు (కేజి) | – | 150 |
| ఫీల్డ్ కెపాసిటి/పని సామర్థ్యం (హె/గంట) | – | 8 (14 నాజిళ్ళతో) |

**ఉపయోగం :**

కూరగాయల తోటలలో, పూల మొక్కల పొలాలలో, ద్రాక్ష తోటలలో మరియు పొడవు రకపు పంటలైన చెఱకు, మొక్కజొన్న, సజ్జ, అపరాలలో ఎక్కువగా ఉపయోగిస్తారు.

**ధర :** రూ. 40,000/–

## 7.4. స్వయం ఆధారిత ఎత్తైన పిచికారీ యంత్రము



**సంక్షిప్త వర్ణన :**

ఈ పరికరము 20 అశ్వశక్తి గల డీజిల్ యంత్రము, గేర్‌బాక్స్, నీటి తొట్టె, ముందర రెండు చిన్న చక్రాలు, వెనుక రెండు పెద్ద చక్రాలు, 18 నాజిళ్ళ గొట్టము, ఎత్తైన ఛాసిస్, పిచికారీ పంపు, వెనుక వైపు కూర్చుని నడపటానికి పీఠము, ముందువైపు సహాయకుల / సహాయక పీఠములు మొదలైన భాగములు ఉంటాయి. నాజిళ్ళ గొట్టము మడుచు సౌకర్యము కలిగి వుంటుంది. రెండు వరుసల పత్తి మొక్కలు ఛాసిస్ కింద పట్టును. ఈ యంత్రము ముందుకు వెళ్ళే వేగాలు, 4 వెనుక వేగము, కలిగి పొలాలలో 1,2 వేగాలను రహదారిపై 3,4 వేగాలను కలిగివుంటుంది. నాజిళ్ళ గొట్టాన్ని 31.5 సెం.మీ. నుంచి 168.5 సెం.మీ. ఎత్తు వరకు అమర్చుకోవచ్చు.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| గేర్ల సంఖ్య | – | నాలుగు ముందుకు, ఒకటి వెనుకకు |
| గ్రౌండ్ క్లియరెన్స్ అప్ మిషన్ | – | 1200 |
| నాజిళ్ళు సంఖ్య | – | 18 |
| నాజిళ్ళ మధ్య దూరం (సెం.మీ.) | – | 67.5 |
| విడ్త్ ఆఫ్ కవరేజ్ | – | 13.50 పిచికారీ స్థల వెడల్పు |
| ట్యాంక్ సామర్థ్యం (లీ) | – | 1000–తొట్టి సామర్థ్యం (లీ) |
| పొలం / రోడ్డు వేగం | – | 5/25 |
| బరువు (కేజి) | – | 1900 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి.) | – | 20 డీజల్ ఇంజన్ |

**ఉపయోగం :**

ప్రత్తి పొలాలలో ఈ యంత్రము చేత పిచికారీ చాలా సులభతరంగా ఉంటుంది. దీనిచేత గోధుమ, పొద్దుతిరుగుడు వంటి పంటలపై కూడా పిచికారీ చేయవచ్చు.

**ధర :** రూ. 80,000/–

## 7.5. ఎయిర్ బ్లాస్ట్ పిచికారీ యంత్రము



**సంక్షిప్త వర్ణన :**

ఈ యంత్రము 400 లీటర్ల తొట్టి, పిచికారీ పంపు, నాజిళ్ళు, ఫ్యాను, కంట్రోల వాల్వ్ (నియంత్రణా కవాటము) మొదలైన భాగాలను కలిగి వుంటుంది. అంతేగాక ఫ్యాను నుంచి వచ్చు గాలి ప్రవాహము రసాయనిక మందును అతి చిన్న బిందువులుగా విడగొట్టి వెదజల్లుతుంది. ఈ యంత్రము ట్రాక్టరు 3 పాయింట్ల లింకుకు తగిలించబడి పి.టి.వో షాఫ్ట్ ద్వారా నడుపబడుతుంది. పిచికారీ స్థల వెడల్పు మరియు దిశ మార్చుకోవచ్చు.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| శక్తి | – | ట్రాక్టర్ పి.టి.వో. 540 భ్రమణ వేగం వద్ద |
| పంటలు | – | పత్తి, చెఱుకు, పండ్ల తోటలు |
| ఫ్యాను రకం | – | సెంట్రిపుగల్ |
| ప్రవాహ వేగం (లీ/మీ) | – | 120 |
| పిచికారీ మోతాదు (లీ/హె) | – | 100–400 |
| పిచికారీ వెడల్పు (మీ) | – | 15 (విత్ అవుట్ ఎండ్) |
| పని వేగము (కి.మీ./గంట) | – | 2–6 |
| ఇంజన్ బరువు (కేజి) | – | 230 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాటు) | – | 35/26.25 ట్రాక్టరు. |
| తొట్టి / ట్యాంకు సామర్థ్యం (లీ) | – | 400 |

**ఉపయోగం :**

పండ్ల తోటలలో, పత్తి, చెఱకు, పొద్దుతిరుగుడు పొలాలలో పిచికారీ ఈ యంత్రముచే సులభం.

**ధర :** రూ. 50,000/–

## 8.0. పంటకోత ఉపకరణములు

8.1. పీఠము కలిగిన స్వయం ఆధారిత నిలువుగా సేకరించి కోయు యంత్రం

8.2. ట్రాక్టరు ఆధారిత నిలువుగా సేకరించి కోయు యంత్రం

8.3. స్వయం ఆధారిత కోసి కట్ట కట్టు యంత్రం

8.4. ట్రాక్టరు ఆధారిత జోడి కోత యంత్రం / కంబైన్ హార్వెస్టరు

8.5. స్వయం ఆధారిత జోడి కోత యంత్రం / కంబైన్ హార్వెస్టరు

8.6. స్వయం ఆధారిత పశుగ్రాస కోత యంత్రం

8.7. చెఱుకు కోత యంత్రం

## 8.1. పీఠము కలిగిన స్వయం ఆధారిత నిలువుగా సేకరించి కోయు యంత్రం



**రూప వర్ణన :**

ఇది 6 హెచ్.పి./అశ్వశక్తి కల డీజిల్ యంత్రాన్ని కలిగి కూర్చుని నడుపుటకు వీలైన నిర్మాణాన్ని కలిగివుంటుంది. ముందరి రెండు పెద్ద చక్రాలకు శక్తి సరఫరా, వెనుక రెండు చిన్న చక్రాలు దిశ మార్పిడికి వీలుగా ఉంటాయి. సులువుగా నడుపుటకు క్లచ్, బ్రేకు, స్టీరింగు, హైడ్రాలికు మొదలైన భాగాలను కలిగివుంటుంది. అలాగే పంటను వరుసలలో సర్ది అందుంచు పనిముట్టు, నక్షత్ర చక్రపు ఆకారంలో రంపము, సరఫరా బెల్ట్ మొదలైన భాగాలను కలిగివుంటుంది.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| వేగము | - | 2 ముందుకు, 1 వెనుకకు |
| స్టార్‌వీల్ కటర్ బార్ / నక్షత్ర చక్ర రంపము పొడవు(మీ.మీ.) | - | 76.2 |
| పొడవు (మి.మీ.) | - | 3185 |
| వెడల్పు (మి.మీ.) | - | 1900 |
| ఎత్తు (మి.మీ.) | - | 1450 |
| బరువు (కి.మీ./గంట) | - | |
| పనిచేయు వేగం | - | 3.0 - 3.5 |
| ధాన్యపు మొత్తం నష్టం (%) | - | 5.0-5.9- గింజ నష్ట శాతం |
| పని సామర్థ్యం (హె/గం) | - | 0.25-0.30 |
| ఇంధన ఖర్చు (లీ) | - | 0.90-1.15 |
| పనిచేయు సామర్థ్యత (శాతం) | - | 60-70 |
| పనివారం సంఖ్య | - | 5-6/గ/హె |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాటు) | - | 6/4.5, యంత్రం శక్తి |

**ఉపయోగం :**

వరి, గోధుమ, సోయా చిక్కుడు, ఇతర పప్పు గింజలు, నూనె గింజల పంటలలో కోత కోయటానికి ఉపయోగించవచ్చును.

**ధర :** రూ. 1,20,000/-

## 8.2. ట్రాక్టరు ఆధారిత నిలువుగా సేకరించి కోయు యంత్రము



**రూప వర్ణన :**

ఈ పరికరాన్ని ట్రాక్టరు యొక్క ముందు భాగంలో తగిలించబడింది పి.టి.వో. షాఫ్ట్ నుంచి లభించు శక్తి వలన మరియు ట్రాక్టరు యొక్క హైడ్రాలిక్ నియంత్రణ వలన పనిచేయునట్లుగా నిర్మాణం కావించబడింది. ఇరువైపుల కదులు రంపము, శక్తి సరఫరాకి కొప్పి, గేరు బాక్స్, పంట మొక్కలను వరుసలో సర్దు ఏడు పనిముట్లు మొదలైన భాగాలను కలిగివుంటుంది. భూమి నుంచి పరికరం యొక్క ఎత్తు కప్పి / పుల్లీ మరియు ఇనుప తీగల సహాయంతో ట్రాక్టరు యొక్క హైడ్రాలిక నియంత్రిస్తుంది. మొక్కలను కత్తిరించిన తరువాత వీటిని పరికరానికి ఒక వైపు ఒకే దిశలో చేరవేస్తుంది. ఇలా చేరవేయడానికి అనువుగా రెం సరఫరా, రవాణా బెల్టులు, నక్షత్ర ఆకార పళ్ళాలు స్ప్రింగులు మొదలైన సామగ్రి ఉంటుంది.


**వివరణలు :**

| | | |
|---|---|---|
| నక్షత్రపు పళ్ళెలు సంఖ్య | – | 7 |
| నక్షత్రపు పళ్ళెం వ్యాసం (సెం.మీ.) | – | 270–282 |
| కత్తిరించు రంపం వెడల్పు (మి.మీ.) | – | 2000–2210 |
| కవచ్ / గార్డ్ ఖాళీ సందు | – | 70–80 |
| రంపం కదిలికల సంఖ్య / ని॥ | – | 388–675 కదిలిక పొడవు – 75–80 (మి.మీ.) |
| బెల్ట్ వెడల్పు (మి.మీ.) | – | 55–60 |
| పుల్లీ / కొప్పి వ్యాసం | – | 118–140 |
| రంపం పొడవు | – | 1600–2010 |
| బరువు (కేజి) | – | 197–350 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాటు) | – | 35/26.5 ట్రాక్టరు |

**ఉపయోగం :** వరి, గోధుమ పంటలను కోత కోయడానికి ఈ పరికరాన్ని ఉపయోగిస్తారు.

**ధర :** రూ. 45,000/–

## 8.3. స్వయం ఆధారిత కోసి కట్ట కట్టు యంత్రం



**రూప వర్ణన :**

ఒకే సమయంలో పంటను కోసి కట్టలుగా కట్టుటకు ఇది ఒక ఏకైక యంత్రము. అతి తక్కువ ఖర్చుతో, అతి తక్కువ గింజ నష్టముతో ఆశ్చర్యకర రీతిలో పనిచేయును. మరియు గడ్డిని చివరి కంటా కోయడంతో గడ్డిని పూర్తిగా ఉపయోగించుకోవచ్చు. ఈ యంత్రము గోధుమ, ఓట్స్, బార్లీ, వరి మరియు ఇతర గింజ ధాన్యాల పంటలకు ఉపయోగించవచ్చు.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| కత్తిరించు వెడల్పు (మీ) | - | 12 |
| ఎత్తు కత్తిరింపు | - | 3 నుండి 5 సెం.మీ. (నేల నుండి) |
| యంత్రం / శక్తి వనరు | - | 10.2 హెచ్.పి., గాలికి చల్లబడె డీజల్ యంత్రం |
| గేర్లు | - | 4 ముందుకు మరియు 1 వెనుకకు |
| యంత్రపు బరువు | - | 4 క్వింటల్ |

**ఉపయోగం :**

పంట గింజలను కోత కోసి, కట్టలుగా కట్టడానికి ఉపయోగిస్తారు.

- 85-110 సెం.మీ.ల ఎత్తు ఉన్న పంట కోతలకు ఉపయోగించవచ్చు.
- 1 లీటరు డీజిల్ ఖర్చుతో 1 గంటలో 1 ఎకరా పంటను కోసి కట్టలుగా కట్ట కలుగుతుంది.
- అవసరమైనపుడు పశు గ్రాసాన్ని కత్తిరించే రంపాన్ని అమర్చుకోవచ్చు.

**ధర :**

రూ. 2,00,000/-

## 8.4. ట్రాక్టరు ఆధారిత జోడి కోత యంత్రం



**రూప వర్ణన :**

ఈ యంత్రం కోట కోయు కత్తిరించు, నూర్చు, శుభ్రం చేయు మరియు ధాన్యం సరఫరా నిర్వహణ విభాగాలుగా ఉంటుంది. కత్తిరించు విభాగములో రంపము, నూర్చుటకు సరఫరా చేసే పనిముట్లు మొదలైన భాగాలు ఉంటాయి. నూర్చు విభాగములో నూర్చు డ్రంమ్, అర్ధ చంద్రాకారపు జల్లెడ ఉంటాయి. శుభ్రతా విభాగములో జల్లెడలు, గింజలను పట్టివుంచు గిన్నె మొదలైన భాగాలు ఉంటాయి. ధాన్య సరఫరా విభాగములో గింజలను పైకి తీసుకొని వెళ్ళి బయటకి పంపించు పనిముట్లు ఉంటాయి. ఈ యంత్ర పరికరము పై ట్రాక్టరు బిగించడానికి వీలుగా మరియు అవసరం లేనపుడు ట్రాక్టరు తీసి వాడుకోగలము.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| రంపము పొడవు | - | 4300 (మి.మీ) |
| రంపము వెడల్పు | - | 550-1250 (మి.మీ.) |
| నూర్చు డ్రమ్ వ్యాసం | - | 605 (మి.మీ.) |
| నూర్చు డ్రమ్ వేగము | - | 540-1050 (ఆర్.పి.యం) |
| పై జల్లడ పొడవు | - | 1240 (మి.మీ.) |
| పై జల్లడ వెడల్పు | - | 1215 (మి.మీ.) |
| క్రింది జల్లడ పొడవు | - | 1240 (మి.మీ.) |
| ధాన్యపు నిలవ తొట్టి సామర్థ్యం | - | 3.28 |
| రోడ్డు వేగం | - | 2-11.4 కి.మీ./గం॥ |
| బరువు | - | 8200 (కేజి) |
| శక్తి ఆవశ్యకత | - | 90-110 / 67.5 - 82.50 యంత్రం |

**ఉపయోగం :**

ఏక కాలంలో వరి, గోధుమ, కొన్ని పప్పు గింజల పంటలను కోసి, నూర్చి, శుభ్రం చేయడానికి ఈ యంత్రమును ఉపయోగిస్తారు.

**ధర :** రూ. 12,00,000 - 14,00,000/-

## 8.5. స్వయం ఆధారిత జోడి కోత యంత్రం




**రూప వర్ణన :**

ఈ యంత్రం కత్తిరించు, నూర్చు, శుభ్రం చేయు మరియు ధాన్య నిర్వహణ (సరఫరా) విభాగాలుగా ఉంటుంది. కత్తిరించు విభాగములో రంపము, నూర్చుటకు సరఫరా చేసే పనిముట్లు మొదలైన భాగాలు ఉంటాయి. నూర్చు విభాగములో నూర్చు డ్రమ్, అర్ధ చంద్రాకారపు జల్లెడ ఉంటాయి. శుభ్రత విభాగములో జల్లెడలు, గింజలను పట్టివుంచు గిన్నె మొదలైన భాగాలు ఉంటాయి. ధాన్య నిర్వహణ (సరఫరా) విభాగములో గింజలను పైకి తీసుకొని వెళ్ళి బయటకు పంపించు పనిముట్లు వుంటాయి. శుభ్రమైన ధాన్యపు గింజలను నేరుగా వేరే ట్రాలీలో పట్టుకోవచ్చు.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| రంపం పొడవు (మి.మీ. | - | 4300 |
| రంపం ఎత్తు (మి.మీ.) | - | 550–1250 |
| నూర్చు డ్రమ్ వ్యాసం (మి.మీ.) | - | 605 |
| నూర్చు డ్రమ్ పొడవు (మి.మీ.) | - | 1240 |
| నూర్చు డ్రమ్ వేగం (ఆర్.పి.యం) | - | 540–1050 |
| పై జల్లెడ పొడవు (మి.మీ.) | - | 1240 |
| పై జల్లెడ వెడల్పు (మి.మీ.) | - | 1215 |
| క్రింది జల్లెడ పొడవు (మి.మీ.) | - | 1240 |
| క్రింది జల్లెడ వెడల్పు (మి.మీ) | - | 1215 |
| ధాన్యపు తొట్టి సామర్థ్యం (క్వింటాళ్లలో) | - | 3.28 |
| రోడ్డు వేగము (కి.మీ./గం) | - | 2–11.4 |
| బరువు (కేజి) | - | 8200 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాటు) | - | 90–110 యంత్రం శక్తి |

**ఉపయోగం :**

ఏక కాలంలో వరి, గోధుమ కొన్ని పప్పు గింజల పంటలను కోసి, నూర్చి, శుభ్రం చేయడానికి ఈ యంత్రమును ఉపయోగిస్తారు.

**ధర :** రూ. 14–16 లక్షలు

## 8.6. స్వయం ఆధారిత పశుగ్రాస కోత యంత్రము



**రూప వర్ణన :**

ఇది 3.75 కిలోవాట్లు శక్తివున్న యంత్రాన్ని కలిగి ఉండి రంపానికి శక్తిని అందించడానికి వీలుగా చైను మరియు స్ప్రాకేట్లుని కలిగి ఉంటుంది. రంపము చొప్ప మొదళ్ళును కత్తిరిస్తే వాటిని ఇరు ప్రక్కల ఉన్న డ్రమ్‌లు సేకరించి వరుసలలో వదిలివేస్తాయి. ఈ యంత్రం వెనుక దీనిని పట్టుకుని నడుస్తూ పని చేయించుకోవాలి. భూమి నుంచి దీని ఎత్తు 480 మి.మీ. వుండుట వలన కోసిన తరువాత ఎటువంటి ఆటంకము లేకుండా చొప్పున భూమిపై వదలవచ్చు.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| రంపం పొడవు (మి.మీ. | – | 1450 |
| పనిచేయు సామర్థ్యం (హె/గం) | – | 0.18 |
| శక్తి సరఫరా | – | చైన్ మరియు స్ప్రాకట్లు |

**ఉపయోగం :**

బర్సీమా, లూసర్న్, మెంతా మొ॥ పశగ్రాస పంటను కోయడానికి ఉపయోగిస్తాము.

**ధర :**

రూ. 90,000/-

## 8.7. వేరుశెనగ త్రవ్వి జల్లెడ పట్టు పరికరము



**సంక్షిప్త వర్ణన :**

ఈ పరికరానికి వేరుశెనగ పంటను తవ్వి తీసే బ్లేడు, తవ్విన పంట నుంచి మట్టిని వేరు చేయడానికి, ఈ పంటను $30^0$ వాలులో కొంత ఎత్తుకు తీసుకునివెళ్ళి నేలపై ఒక వరుసలో వేయడానికి తగిన విధంగా కింది నుంచి పైకి తిరిగే జల్లడ, రెండు రెక్కలు, చైను మరియు స్ప్రాకెట్‌లు మొదలైన భాగాలు కలవు. ఇది ట్రాక్టరు పి.టి.ఓ. షాఫ్ట్ మరియు హైడ్రాలిక్ ఆధారంగా పని చేస్తుంది. ఈ పరికరం వలన నేలపై పడే మొక్కలు త్వరగా ఆరిపోయే పద్ధతిలో పడుతాయి.

**కొలతలు / వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | – | 2260 |
| వెడల్పు (మి.మీ.) | – | 2000 |
| ఎత్తు (మి.మీ.) | – | 1420 |
| పార / బ్లేడు పొడవు (మి.మీ.) | – | 1220 |
| గేజ్ చక్రపు వ్యాసం (మి.మీ.) | – | 400 |
| కర్రు / కాల్టరు పరిమాణం (మి.మీ.) | – | 350 |
| కన్వేయరు / సరఫరా జల్లెడ వెడల్పు (మి.మీ.) | – | 1580 |
| కన్వేయరు / సరఫరా జల్లెడ పొడవు (మి.మీ.) | – | 1270 |
| సరఫరా జల్లెడ రేక్స్ మధ్య సందు (మి.మీ.) | – | 160 |
| బరువు (కేజి) | – | 475 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాటు) | – | 35/26.25 లేక అంతకన్నా ఎక్కువ. |

**ఉపయోగం :** వేరుశనగ పంటను పీకడానికి ఈ పరికరము ఉపయోగపడ్తుంది.

**ధర :** రూ. 60,000/–

## 8.8. చెఱుకు కోత యంత్రము



**సంక్షిప్త వర్ణన :**

ఇది ఒక స్వయం ఆధారిత చెఱుకు కోత పరికరము. దీనిని మన భారత దేశము, ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటు ఉన్నది. దీనిని పని చేయించడానికి 375 అశ్వశక్తి గల యంత్రము అవసరమవుతుంది. లేదా సమాన శక్తికి రెండు యంత్రాలచే కూడా నడపవచ్చు. గాలి చక్రాలు లేదా ఇనుప పట్టి రేకుల / ట్రాక్‌టైపు చక్రాలు కలిగిన యంత్రాలు లభిస్తాయి. ఎక్కువ తేమ వున్న నేలల్లో ఇనుప పట్టి రేకుల చక్రాల యంత్ర పరికరం బాగా ఉపయోగపడ్తుంది. ఈ పరికరం చెఱుకును మొదలంటూ కోసి, పైకొన కత్తిరించి, ఆకులు తీసివేసి శుభ్రంచేసి మొత్తం గడను లేదా ముక్కలను పక్కనున్న ట్రాలీలో వేస్తుంది. అంతేగాకుండా ఇది లావైన, పొడవైన చెఱకు గడలను చాలా సులభంగా నియంత్రిస్తుంది. దీని అధిక బరువు వలన ఒక స్థలం నుంచి ఇంకొక చోటికి నడపటం కొంచం కష్టమైన పని.

**కొలతలు / వివరణలు :**

| | | |
|---|---|---|
| యంత్రము శక్తి (హెచ్.పి./కిలోవాటు) | – | 375/282 యంత్రము |
| సామర్థ్యము (టన్ను/గంట) | – | 30 |

**ఉపయోగం :**

ఈ పరికరము చెఱకు పంట కోతలకు చక్కగా ఉపయోగపడుతుంది. చెఱకును కింది వరకు కోసి, పై కొన కత్తిరించి, ఆకులు తీసివేసి మొత్తం గడను లేదా గడను ముక్కలుగా చేసి ట్రాలీలో వేస్తుంది.

**ధర :**

రూ. 1.0 – 1.5 కోటి

# 9.0. పంట నూర్పు ఉపకరణములు

9.1. బహు పంటల నూర్పు యంత్రం

9.2. అక్ష ప్రవాహ దిశ వరి నూర్పు యంత్రం

9.3. వేరుశనగ నూర్పు యంత్రం

9.4. ప్రొద్దుతిరుగుడు పూలు నూర్పు పరికరము

9.5. మొక్కజొన్న వలుచు పరికరం

## 9.1. బహు పంటలు నూర్చు యంత్రం




**రూప వర్ణన :**

ఈ యంత్ర పరికరము నూర్చే డ్రమ్ము, గడ్డిని నడుపునది, కదిలే జల్లెడలు, తూర్పు పట్టే, శుభ్రం చేసే భాగాలను కలిగి ఉంటుంది. నూర్చే డ్రమ్ము రాస్ప్ – బార్ రకము. దీన్ని కాస్ట్ ఐరన్ రింగులు, షీట్ మెటల్ మరియు పళ్ళ అరలు అన్నింటిని, పెద్ద పెడల్ బేరింగులుతో నడిచే ముఖ్య ఇరుసు (షాఫ్ట్) కి బిగించి వుంటుంది. వివిధ కొప్పిల / పుల్లీలు ద్వారా శక్తి సరఫరా జరుగుతుంది. ఫ్యాను / బ్లోయర్ వేగాలు, చెప్పి ఆకారపు జల్లెడ క్లియరెన్స్, పంట రకాలను బట్టి సవరించుకోవచ్చు.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| బీటరు షాఫ్ట్ వ్యాసం (మి.మీ.) | – | 42 (బీటరు) |
| బీటరు షాఫ్ట్ పొడవు (మి.మీ.) | – | 400 |
| నూర్చు డ్రమ్ వ్యాసం (మి.మీ.) | – | 416 |
| నూర్చు డ్రమ్ పొడవు (మి.మీ.) | – | 560 |
| పైనుండి క్రింది మొత్తం ఎత్తు (మి.మీ.) | – | 500 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కి.వా.) | – | 7.5/5.6 (యంత్రం) |
| సామర్థ్యం (కేజి/గం) | – | 600–700 |

**ఉపయోగం :**

పలు పంటలు నూర్చుటకు ఉపయోగించుదురు. వరి, రాగి, జొన్న, సజ్జ, మొక్కజొన్న, ప్రొద్దుతిరుగుడు పూలు, గోధుమలు మొదలగునవి.

**ధర :** రూ. 1,20,000/–

### 9.2. అక్ష ప్రవాహ దిశ వరి నూర్పు యంత్రం



**రూప వర్ణన :**

దీనికి నూర్చె డ్రమ్ము, చిప్ప ఆకారపు జల్లెడ, డ్రమ్ము పెట్టె, శుభ్రపరిచే భాగము మరియు (ఫీడింగ్ చూట్) భాగాలు కలవు. అక్ష ప్రవాహదిశ అనగా ఒక చివరి భాగములో పంటను యంత్రంలోనికి పంపిస్తే ధాన్యము ఇంకొక చివరి భాగములో బయటకు వచ్చును. పంట అక్ష ప్రవాహ దిశలో కదులుటకు డ్రమ్ము పెట్టె 7 లూవర్స్‌ను కలిగి ఉంటుంది. పంట పూర్తిగా నూర్చుటకు డ్రమ్ము చుట్టు 31/2 ప్రదక్షిణలు తిరుగును. ధాన్యాన్ని శుభ్ర పరుచుటకు రెండు బ్లోయర్లు, జల్లెడలు ఉంటాయి.

**వివరణలు :**

పొడవు (మి.మీ.) – 3050

వెడల్పు (మి.మీ.) – 2030

ఎత్తు (మి.మీ.) – 1960

ఫీడింగ్ చూట్ పొడవు (మి.మీ.)– 905

డ్రమ్ము రకము – శలాక

డ్రమ్ము వ్యాసము × పొడవు (మి.మీ.) – 770×1500

చిప్ప ఆకారపు జల్లెడ పొడవు (మి.మీ.) – 570

చిప్ప ఆకారపు జల్లెడ వెడల్పు (మి.మీ.) – 840

చిప్పఆకారపు జల్లెడ క్లియరెన్స్(మి.మీ.) – 18–21

బ్లోయరు – 02, 400 మి.మీ. వ్యాసము, 160 మి.మి., వెడల్పు కలిగిన కవ్వము / ఆస్పిరేటరు రకము.

బరువు (కేజి) – 730

శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కి.వాట్) – 35/26.25 ట్రాక్టరు

**ఉపయోగం :** వరి పంట నూర్చుటకు ఉపయోగిస్తారు.

**ధర :** రూ. 80,000/–

## 9.3. వేరుశెనగ నూర్పు యంత్రము



**రూప వర్ణన :**

ఇది అక్ష ప్రవాహదిశ రకము, దీనికి పంట వేసే తొట్టి / ఫీడ్ హాపర్ స్పైక్ – టూల్/శలాక డ్రమ్ము, చిప్ప ఆకారపు జల్లెడ / కాన్‌కేవ్ కదిలే జల్లెడలు, మరియు బ్లోయరు కలవు. డ్రమ్ము పైన శలాకలు 10 వరుసలలో అమర్చి ఉంటాయి. డ్రమ్ము చిప్ప ఆకారపు జల్లెడతో కప్పబడి ఉంటుంది. జల్లెడ సందులు 8×25 మి.మీ.ల పరిమాణంలో ఉంటాయి. వీటి కింద రెండు వూగే జల్లెడలు కాయల నుంచి మట్టి ఆకులు, దమ్ము కణాలును శుభ్రం చేస్తాయి. ఈ రెండు జల్లెడల మధ్యలో బ్లోయరు బిగించబడి ఆకులను వూదెయ్యడానికి సహాయ పడుతుంది. ఈ యంత్రముతో పచి&చ పంటను కూడా నూర్చుకోవచ్చు.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | – | 2050 |
| వెడల్పు (మి.మీ.) | – | 1650 |
| ఎత్తు (మి.మీ.) | – | 1570 |
| రకం | – | శలాక / స్పైక్ |
| డ్రమ్ము వేగం (ఆర్.పి.యం.) | – | 225 |
| బ్లోయరు వేగం (ఆర్.పి.యం.) | – | 1500 |
| బరువు (కేజి) | – | 430 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కి.వా) | – | 5/3.75 యంత్రం |
| పనివారి అవసరత | – | 4 |
| సామర్థ్యం (కేజి/గంట) | – | 150 |

**ఉపయోగం :** మొక్కల నుంచి వేరుశనగ కాయలను వేరు చేస్తుంది.

**ధర :** రూ. 60,000/–

## 9.4. ప్రొద్దు తిరుగుడు పూలు నూర్చు పరికరము



**రూప వర్ణన :**

దీనికి నూర్చే డ్రమ్ము, చిప్ప ఆకారపు జల్లెడ (కేసింగ్ విత్ లూవర్స్) శుభ్రం చేసే, పంట వేసే పెట్టె మరియు చట్టము / ఫ్రేము భాగాలు ఉంటాయి. డ్రమ్ము పై పెట్టె ........... ఆకారంలో 7 louvers కలిగి పంటను అక్ష దిశలో కదులుటకు సహాయ పడుతుంది. పూర్తిగా నూర్చుబడుటకు పంట 3 1/2 ప్రదక్షణలు చేయాలి. శుభ్రం చేసే విభాగము బ్లోయరును, రెండు జల్లెడలను కలిగి ఉంటుంది. యంత్రము యొక్క నూర్చు సామర్థ్యం 100% శుభ్రం చేసే సామర్థ్యం 90 శాతంగను ఉంటుంది.

**వివరణలు :**

| | | |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | – | 3230 |
| వెడల్పు (మి.మీ.) | – | 1390 |
| ఎత్తు (మి.మీ.) | – | 2255 |
| నూర్చు రకం | – | అక్ష ప్రవాహదిశ |
| నూర్చు డ్రమ్ వ్యాసం (మి.మీ.) | – | 495 |
| డ్రమ్ పొడవు (మి.మీ.) | – | 1194, 1500 |
| కడ్డీలు / బార్స్‌ల సంఖ్య | – | 6 |
| ప్రధాన ఇరుసు, వ్యాసం (మి.మీ.) | – | 55 |
| చిప్ప ఆకార జల్లెడ పొడవు | – | 1256 |
| జల్లెడల సంఖ్య | – | 3 |

| | | |
|---|---|---|
| పై జల్లెడ పొడవు | – | 2620 |
| పై జల్లెడ వెడల్పు | – | 910 |
| మధ్య జల్లెడ పొడవు | – | 1220 |
| మధ్య జల్లెడ వెడల్పు | – | 910 |
| క్రింది జల్లెడ పొడవు | – | 2050 |
| క్రింది జల్లెడ వెడల్పు | – | 910 |
| బ్లోయర్‌ల సంఖ్య | – | 01 |
| బరువు (కేజి) | – | 615 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కి.వా.) | – | 7.5/5.6 కరెంట్ యంత్రము |

**ఉపయోగం :** కుసుమ / పొద్దుతిరుగుడు పంట నూర్చుటకు ఈ యంత్రం ఉపయోగపడుతుంది.

**ధర :** రూ. 60,000/–

## 9.5 మొక్కజొన్న వలుచు పరికరం





**రూప వర్ణన :**

ఇది రెండు రకాల నిర్మాణాలతో లభిస్తుంది. మొదటి దానిలో డ్రమ్ము పై శలాకలు వివిధ ఎత్తులో బిగించబడి ఎక్కువ సామర్థ్యంతో పని చేయడానికి వీలుగా ఉంటాయి. శలాకలు ఆరు వరుసలలో ఆరేసి చొప్పున ఉంటాయి. జల్లెడ సందులు 1.25 సెం.మీ. వ్యాసంతో ఉంటాయి. రెండవ దానిలో (అక్ష ప్రవాహదిశ) కొయ్యలు / పెక్స్ డ్రమ్ముపై బిగించబడి ఉంటాయి. డ్రమ్ము పెట్టె louvers ని కలిగి ఉంటుంది.

| **వివరణలు :** | **శలాకరకం** | **అక్ష ప్రవాహ దిశ రకం** |
|---|---|---|
| పొడవు (మి.మీ.) | 1765 | 3400 |
| వెడల్పు (మి.మీ.) | 1065 | 1140 |
| ఎత్తు (మి.మీ.) | 1570 | 2190 |
| నూర్చు డ్రమ్ము వ్యాసం (మి.మీ.) | 480 | 495 |
| నూర్చు డ్రమ్ము పొడవు (మి.మీ.) | 325 | 1460 |
| డ్రమ్ము వేగం (మీ/సె) | 1.64 | 13.7 |
| నూర్చు డ్రమ్ రకం | శలాక / స్పైక్ | పెగ్ |
| పూడే పంకా / బ్లోయరు రకము | సెంట్రఫ్యూగల్ | సెంట్రిఫ్యూగల్ |

| | | |
|---|---|---|
| జల్లెడల సంఖ్య | | |
| పై జల్లెడ సందు (మి.మీ.) | 2 | 3 |
| మధ్య జల్లెడ సందు (మి.మీ.) | 12 | 12.5 |
| క్రింది జల్లెడ సందు (మి.మీ.) | 2 | 3 |
| చిప్ప ఆకారపు జల్లెడ క్లియరెన్స్ | 50 | 50 |
| చిప్ప ఆకారపు జల్లెడ సందులు (మి.మీ.) | 5×5 | 5.1×5.1 |
| కందెలో తేమ శాతం (%) | 12–28 | 12–28 |
| నూర్చే సామర్థ్యం (కి.గ్రా./గం॥) | 450–650 | 1200–2800 |
| శక్తి ఆవశ్యకత (హెచ్.పి./కిలోవాటు) | 35/26 ట్రాక్టరు | 126 ట్రాక్టరు |

**ఉపయోగం :**

దీనిని ఉపయోగించి ఏకకాలంలో మొక్కజొన్న రేకలు తీయుట, గింజలు వలుచుటకు ఉపయోగించుదురు.

**ధర :** రూ. 30,000/–

# 10. వ్యవసాయ యంత్ర-పరికరముల తయారీదారుల చిరునామా పట్టిక

## ఆంధ్రప్రదేశ్

1. అబ్దుల్లా ట్రాలీ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్, ఎన్.హెచ్.-6, నంద్యాల రోడ్డు, తాడిపత్రి, అనంతపురం (ఆంధ్రప్రదేశ్) - 515 001.
2. అరుణ ఇండస్ట్రీస్, ప్లాట్ నంబరు 119-బి, ఇండస్ట్రీస్ కాంప్లెక్స్, కటెటదన్, హైదరాబాద్ - 500 252 (ఆంధ్రప్రదేశ్) ఫోన్ నెం. 040 - 24362338 / 24360486
3. బాలాజీ ఇంజనీరింగ్ వర్క్స్, నియర్ ఆర్.టి.సి. బస్‌స్టాండ్, అనంతపురం - 515 001 (ఆంధ్రప్రదేశ్)
4. భారత్ ట్రాలీ వర్క్స్ అండ్ ఆల్‌టర్‌నేషన్ వర్క్స్, ఎన్.హెచ్.-6, కాంపౌండ్, నంద్యాల రోడ్డు, తాడిపత్రి - 515 001 (ఆంధ్రప్రదేశ్)
5. భాస్కర్ ఇంజనీరింగ్ వర్క్స్, ఆర్‌టెస్.రోడ్, 25/432, సంజీవ నగర్, నంద్యాల, కర్నూలు - 518 001 (ఆంధ్రప్రదేశ్)
6. ఇసోర్ ఎంటర్‌ప్రైజస్, 9/21, పి.ఎస్.రోడ్, చంద్రగిరి - 511001 (ఆంధ్రప్రదేశ్)
7. ఇస్లామ్ ఆటోమొబైల్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్, నంద్యాల రోడ్, తాడిప&రతి, అనంతపురం-515001 (ఆంధ్రప్రదేశ్).
8. గణేష్ ఆగ్రో మెషినరి ఎంటర్‌ప్రైజస్, తాడేపల్లిగూడెం, జిల్లా వెస్ట్ గోదావరి - 534101 (ఆంధ్రప్రదేశ్).
9. ఇకాన్ ఇంజనీర్స్ లిమిటెడ్, బి-6/3, ఐ.డి.ఎ. ఉప్పల్, హైదరాబాద్ - 500039 (ఆంధ్రప్రదేశ్) (ఫోన్ నెం. 040 - 27204034 / 27201271)
10. ఇందిర జనరల్ ఇంజిన్, వర్క్‌షాప్, తపోవనం, బైపాస్ రోడ్, అనంతపురం - 515001 (ఆంధ్రప్రదేశ్) (ఫోన్ నెం. 9440221252)
11. జిలాని ఇండస్ట్రీస్, ఆత్మకూర్, అనంతపురం - 515 751 (ఆంధ్రప్రదేశ్).
12. జ్యోతి ఇండస్ట్రీస్, పలమనేరు రోడ్, 15-2356, చిత్తూరు - 517002 (ఆంధ్రప్రదేశ్) (ఫోన్ నెం. 9849466729 / 235406)

13. కర్షక్ అండ్ సన్స్, షాప్ నెం. 42, ఎ–1–కరీమ్ ట్రేడ్ సెంటర్, యం.జి. రోడ్, రాణిగంజ్, సికింద్రాబాద్ – 500003 (ఆంధ్రప్రదేశ్)

14. కర్షక్ ఇండస్ట్రీస్, నెం. 18–314, ఛత్రినాక, లాల్‌దర్వాజ, హైదరాబాద్ – 500253 (ఆంధ్రప్రదేశ్).

15. కుమార్ ఇంజనీరింగ్ వర్క్స్, బనగానపల్లి రోడ్, ఓపిపి – పెట్రోల్ బంక్, కోవెలకుంట్ల, కర్నూల్ – 518002 (తమిళనాడు)

16. మహబూబ్ ఆటో ఏజెన్సీ, నియర్ సంజీవ నగర్, నంద్యాల – 518501 (ఆంధ్రప్రదేశ్)

17. మహబూబ్ ఇంజనీర్ వర్క్స్, ఎన్.హెచ్–6, నంద్యాల రోడ్, తాడిపత్రి – 515411, అనంతపురం (ఆంధ్రప్రదేశ్)

18. మహబూబ్ వెల్డింగ్ వర్క్ షాప్ అండ్ ఇండస్ట్రీస్, రాయినపల్లి, నెర్గమెట్ట, ఉరవకొండ – 515812, అనంతపురం. (ఆంధ్రప్రదేశ్)

19. మైనర్ (ఇంప్లిమెంట్స్) ఎ.పి. ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆగ్రో భవన్, 10–2–3, ఎ.సి.గార్డ్స్, హైదరాబాద్ – 500004 (ఆంధ్రప్రదేశ్)

20. మోడరన్ ఆర్కె వెల్డింగ్ వర్క్స్, 16–256–7/1, యస్.యన్.పురం, గుడివాడ – 521301, క్రిష్ణా జిల్లా (ఆంధ్రప్రదేశ్) (ఫోన్ నెం. 08674 – 242029)

21. నవ్య ఆగ్రో ఇండస్ట్రీస్, 1–3/12, పమ్మూరు రోడ్, నియర్ రైల్వేగేట్, గుడివాడ – 521301, క్రిష్ణా జిల్లా (ఆంధ్రప్రదేశ్) (ఫోన్ నెం. 08674 – 244597 / 245482)

22. నవ్య ఇండస్ట్రీస్, ప్లాట్ ఎ/3, ఇండస్ట్రియల్ వెస్ట్, గుడివాడ – 521301, క్రిష్ణా జిల్లా (ఆంధ్రప్రదేశ్).

23. రసూల్ ఇంజనీరింగ్ వర్క్, గుంతకల్, అనంతపురం – 515801 (ఆంధ్రప్రదేశ్)

24. రవి ఇంజనీరింగ్ వర్క్స్, ఆర్.యస్.రోడ్, నంద్యాల, కర్నూలు జిల్లా – 518001 (ఆంధ్రప్రదేశ్) (ఫోన్ నెం. 08514 – 244169)

25. శ్రీ శ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్స్, ప్లాట్ నెం. సి2, సి3, గుడివాడ – 521301, కర్నూలు జిల్లా (ఆంధ్రప్రదేశ్)

26. శ్రీనివాస ఇంజనీరింగ్, బళ్లారి రోడ్, కర్నూలు – 518001 (ఆంధ్రప్రదేశ్)

27. స్టాండర్డ్ టిల్లర్, బస్‌స్టాండ్ రోడ్, గుడివాడ – 521301, క్రిష్ణా జిల్లా (ఆంధ్రప్రదేశ్)

28. వలి చాంద్ ట్రాలీ వర్క్స్, యన్.హెచ్.-6, నంద్యాల వర్క్స్, తాడిపత్రి, అనంతపురం - 515411 (ఆంధ్రప్రదేశ్)

29. విశ్వకర్మ ఇంజనీరింగ్ కంపెనీ, ప్లాట్ నెం. 138, రోడ్ నెం. 26, కాటేదాన్, ఇండస్ట్రియల్ ఎస్టేటు, హైదరాబాదు - 500097 (ఆంధ్రప్రదేశ్) (ఫోన్ నెం. 9848035593 & 24361719)

30. విశ్వకర్మ ఇండస్ట్రీస్, ప్లాట్ నెం.5, రోడ్ నెం.6, కాటేదాన్ ఇండస్ట్రియల్ ఎస్టేటు, హైదరాబాద్ - 500252.

31. గోదావరి ఫార్మ్ ఎక్విప్‌మెంట్స్, జనిత్యాల, కరీంనగర్ - 505001 (ఆంధ్రప్రదేశ్)

32. ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, 504, హుడా భవన్, హిల్‌ఫోర్ట్ రోడ్, హైదరాబాద్-4 (ఫోన్ 040-23391331, 23314246)

33. ఫారమ్ స్టీల్ ప్రొడక్ట్స్, విజయవాడ (ఫోన్ 0866-2553958, 2472694)

34. గ్రీన్‌డెల్టా ఆగ్రో వర్క్స్, వెటరినరీ కాలనీ, రింగ్‌రోడ్, విజయవాడ.

35. మెథిసిస్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, బి.హెచ్.ఇ.ఎల్., హైదరాబాద్. (ఫోన్ 040-23020628, 23730134)

36. అస్పా ఆగ్రో ఇండస్ట్రీస్, గుడివాడ, కృష్ణా జిల్లా. (ఫోన్ 040-24384680 / 243841)

37. ఆర్పా ఆగ్రో ప్రొడక్ట్స్, జి.టి.రోడ్, గుంటూరు. ఫోన్ 0863-5534386

38. బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీస్, కూకట్‌పల్లి, హైదరాబాద్. ఫోన్ 040-65908498.

39. మెకిన్స్ ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రై. లి., బాలా నగర్, హైదరాబాద్. ఫోన్ 040-23095959

40. రైట్‌సెట్ ఇండస్ట్రీస్, గుడివాడ, కృష్ణా జిల్లా. ఫోన్ 08674-243997

41. రవి ఇంజనీరింగ్ వర్క్స్, నంద్యాల, కర్నూలు జిల్లా. ఫోన్ 08514-244169.

42. ఎస్.డి.ఆర్. ఎంటర్‌ప్రైజస్, చంద్రగిరి, చిత్తూరు జిల్లా. ఫోన్ 0877-3120970

43. క్రీడా, సంతోష్ నగర్, హైదరాబాదు. ఫోన్ 040-2450161.

# 11. వ్యవసాయ యంత్రీకరణ - భారత ప్రభుత్వ విధానాలు

## 1) వ్యవసాయ యంత్రీకరణలో మానవ వనరుల అభివృద్ధి :

వ్యవసాయ రంగంలో మానవ వనరులను వృద్ధిపరచుట, నైపుణ్య ఆధార శిక్షణ ద్వారా స్వయం ఉపాధిని ఏర్పరచుట ముఖ్యమైన విధానం. తద్విధంగానే వ్యవసాయ యంత్ర శిక్షణ మరియు పరీక్షణా సంస్థలను బుడ్ని (మధ్యప్రదేశ్) లో 1955 సం॥లో, హిస్సార్ (హర్యానా)లో, 1963 సం॥లో గార్లదిన్నె, అనంతపురం జిల్లా (ఆం.ప్ర.) లో , 1983వ సం॥లో మరియు విశ్వనాధ చెరియాల (అస్సాం) లో 1990 సం॥లో ఏర్పాటు చేయబడా&డయి. ఈ సంస్థలు అప్పటి నుండి వ్యవసాయ యంత్రీకరణలో మానవ వనరులను అభివృద్ధి చేయుచున్నవి. ఈ వ్యవసాయ యంత్ర శిక్షణ, పరీక్షణా సంస్థలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నామినీలు, ప్రభుత్వేతర సంస్థలు, విశ్రాంత రక్షణ ఉద్యోగులు, నిపుణులు, గ్రామీణ యువత, రైతులు మరియు ఇంజనీరింగ్ విద్యార్థుల కొరకు వ్యవసాయ యంత్రాల ఎన్నిక, నడపుట, మరమ్మత్తులు, నిర్వహణ మరియు యాజమాన్యములపై వివిధ రకాల శిక్షణా కార్యక్రమాలను నిర్వహించుచున్నవి. యూజర్ లెవల్ / లబ్ధిదారుల కోర్సులలో శిక్షణ పొందు శిక్షణార్థులకు ఒక్కొక్కరికి నెలకు రూ. 1200/ –ల చొప్పున ఉపకార వేతనము మరియు శిక్షణలో చేరుటకు, శిక్షణ తర్వాత వారి స్వగ్రామం వెళ్లుటకు అగు బస్సు/రైలు కనీస చార్జీలు చెల్లించబడుచున్నవి.

మానవ వనరుల అభివృద్ధిలో వ్యవసాయ యంత్రాల శిక్షణ మరియు పరీక్షణ కేంద్రాలకు తోడ్పాటుగా అధిక సంఖ్యలో రైతులకు వ్యవసాయ యంత్రాలకు, పనిముట్లకు సంబంధించి సరియైన మరియు ఉత్తమమైన శిక్షణ ఇచ్చుటకుగాను రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు ఉన్న సంస్థలు ముఖ్యంగా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వ్యవసాయ సాంకేతిక కళాశాలలు, ఐ.సి.ఎ.ఆర్. సంస్థలు, పాలిటెక్నిక్‌లు ద్వారా కూడా ఏర్పాట్లు చేయబడుచున్నవి. వ్యవసాయ శిక్షణ కొరకు ఒక్కొక్క రైతుకు నెలకు రూ. 5,200/–లు ఆర్థిక సాయాన్ని గుర్తింపు పొందిన శిక్షణా కేంద్రాలకు అందిస్తూ ఉన్నది. ఇందులో రూ. 12,00/–లు ఉపకార వేతనంగాను, శిక్షణలో చేరుటకు, శిక్షణ తర్వాత వారి స్వగ్రామం వెళ్ళుటకు అగు బస్సు / రైలు కనీస చార్జీలకు గరిష్ఠంగా రూ. 300, వసతిగృహ నివాస ఖర్చులకుగాను రూ. 12,00/–లను సంస్థాగత ఖర్చులైన శిక్షణా పుస్తకాలు, గౌరవ వేతనం మొ॥ వాటి కోసం రూ. 2,500/–లను నిర్దేశించి ఉన్నది.

**2) వ్యవసాయ యంత్రముల మరియు పరికరముల నాణ్యతా నియంత్రణ :**

విశేషమైన పంట దిగుబడిని సాధించుటలో అభివృద్ధి పరిచిన మరియు మన్నికైన వ్యవసాయ పరికరములు, యంత్రాలు కీలకపాత్రను పోషిస్తున్నాయి. కాబట్టి మన్నికైన మరియు అవసరమైన పరికరాలను గుర్తించుట ముఖ్య ఆవశ్యకత. నాణ్యత ఒక కీలకమైన అంశముగా తయారీదారులకు మెరుగైన విక్రయ అవకాశాలను అందిస్తూ ఉన్నది. వ్యవసాయ యంత్రముల శిక్షణ మరియు పరీక్షణా సంస్థలు భారతదేశ పరిస్థితులకు అవసరమైన వ్యవసాయ పరికరాలను పరీక్ష చేయడానికి ఒకే రకమైన పరికరాలలో పనితనం గుర్తించి చెప్పుట, రైతులకు మార్గదర్శకత్వం చేయడానికి అవసరమైన జ్ఞానాన్ని ఎక్స్‌టెన్షన్ పనివారికి అందించుట, యంత్రాల కొనుగోలుకు అవసరమైన ఆర్థిక సంస్థలకు సహాయం అందించుటకు నిర్ధేశించబడి ఉన్నవి. ఈ సంస్థలు బి.ఇ.ఎస్. ప్రమాణాలను అందించుటలో, ఎగుమతి ప్రమాణాలను పెంచుటలో, బాబ్ పరీక్ష ద్వారా తయారీదారుల నాణ్యతా ప్రమాణాల విషయంలో సహాయం చేయుట వలన రైతులకు మంచి పరికరాల అందుటకు నిర్దేశించి పనిచేస్తూ ఉన్నవి.

దేశంలో బుద్నీ సంస్థ మాత్రమే ట్రాక్టర్లను ఓ.ఇ.సి.డి. ప్రమాణాల ఆధారంగా పరీక్ష చేయడానికి జాతీయ గుర్తింపు ఉన్న అధికార సంస్థ బుద్నీ. హిస్సార్ సంస్థలు స్వయంఛోదక యంత్రాలను సెంట్రల్ మోటార్ వాహన రూల్స్ అనుగుణంగా పరీక్షించుటకు అధికారాల్ని కలిగివున్నవి. మరియు బుద్నీ సంస్థ ఇంజన్లు విడుదల చేసే వాయువులను పరీక్షిస్తూ ఉన్నది.

వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా రైతులకు లభించే వ్యవసాయ పరికరములు మన్నికైన, నాణ్యమైనవిగా ఉండటానికి రాష్ట్ర ప్రభుత్వాలు పలు సలహాలు, సూచనలు ద్వారా నిర్ణయించాలి. పరికరాల నాణ్యతా పరీక్ష అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ పరీక్షా కేంద్రాలైన రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఐ.సి.ఎ.ఆర్. సంస్థలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, ఇంజనీరింగ్ కళాశాలలు, రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు ఉన్న ఇతర పరిశోదనా సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు పరీక్షించుటకు అనువుగా ఏర్పాటు చేయబడ్డాయి. పై సంస్థలు విడుదల చేసిన తత్సంబంధ పరీక్షా సమాచారాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాల వద్ద లభింపబడాలి.

**3) నూతన వ్యవసాయ యంత్రముల ఆమోద లభ్యత :**

పంట దిగుబడిలో సాంకేతిక జ్ఞానాన్ని వాడుటను పెంపొందించటానికి, అధిక దిగుబడి ఉత్పాదకత సాధించటానికి ఉపయోగపడే సాంకేతికత ప్రదర్శనలు ఏర్పాటు కావాలి. పంట దిగుబడి

విధానంలో అభివృద్ధి చెందిన నూతన సాంకేతిక జ్ఞానాన్ని పెంచుటకు రైతుల ముంగిట వ్యవసాయ, పండ్లతోటల పరికరాల ప్రదర్శన మరియు వాటి పనితనం చూపించుట అత్యంత అవసరం. దీనికిగాను రాష్ట్ర ప్రభుత్వాలు యు.టి. మరియు ప్రభుత్వ సంస్థలైన ఐ.సి.ఎ.ఆర్. మరియు స్టేట్ ఫారమ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలకు గుర్తించిన పరికరాల కొనుగోలు మరియు ప్రదర్శనలకు 100 శాతము ఆర్థిక సహాయం అందచేయబడుతుంది.

**4) వ్యవసాయ యంత్రములు / పరికరముల కొనుగోలు, వాటి ప్రోత్సాహకాలు :**

తక్కువ ధరలలో అన్ని రకాల వ్యవసాయ పరికరాలు దొరుకుటకు పరికరాల ధరలో 25 నుంచి 50 శాతం రాయితీ రూపంలో / గరిష్ఠ పరిమితి వరకు అన్ని వర్గాల రైతులు అన్ని రకాల వ్యవసాయ పరికరములను కొనుటకు వ్యవసాయము మరియు సహకార విభాగము యొక్క వివిధ పథకాలు, జాతీయ ఆహార భద్రతా విభాగము, రాష్ట్రీయ కృషి వికాసయోజన, జాతీయ పండ్లతోటల విభాగము మొదలైనవి ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి.

**5) వ్యవసాయ యం&రతాల సాంప్రదాయ అద్దె కేంద్రాల స్థాపనకు ప్రోత్సాహకాలు :**

రాష్ట్రీయ కృషి వికాసయోజన మరియు సూక్ష్మయాజమాన్య పథకాలు అందించే రాయితీ ప్రోత్సాహకాల వలన వ్యవసాయ యంత్రాల బ్యాంకుల స్థాపన జరిగి తద్వారా అధిక ధర ఉపకరణములు రైతులకు సులభంగా అందటం, దేశ వ్యవసాయంలో యాంత్రీకరణకు లభించే ప్రభుత్వ సహాయాన్ని వ్యాప్తి చేయుటకు మరియు అవసరమైన రైతులకు వివిధ పెట్టుబడి సహాయకాలు లభించుటకు, నిరుద్యోగ గ్రామీణ యువతకు లాభదాయకమైన ఉద్యోగాలను అందతించటం, వ్యవసాయ పనులు సకాలంలో జరిగి పంట దిగుబడి, ఉత్పాదకత విపరీతంగా పెరుగుటకు దోహదం అవుతుంది.

**6) పంటకోత అనంతర నిర్వహణ / కోత అనంతర పంట నిర్వహణాభివృద్ధి :**

దేని కొరకు దిగుబడి రంగంలో పంట కోత అనంతర పరిజ్ఞాన స్థాపన జరుగుతుంది. వీటిని నిర్వహించుటకు / నడుపుటకు ఐ.సి.ఎ.ఆర్. మరియు స్వయం సహాయక బృందాలు / రైతు లబ్ధిదారుల బృందం / రైతు సహకార సంఘాలు, ప్రభుత్వేతర సంస్థలు మొదలైన బృందాల ద్వైపాక్షిక ఒప్పందం క్రింద 40 శాతం ప్రభుత్వ సాయం, మిగిలిన 60 శాతం లాభదాయకాల రూపంలో అందిచటం జరుగుతుంది. చిన్న తరహా పంటకోత అనంతర పరిజ్ఞాన స్థాపించుటకు ప్రభుత్వం 40 శాతం గరిష్ఠ రాయితీని మరియు రైతు యొక్క తొలి విడత మదుపు / పెట్టుబడి

2 లక్షల రూపాయలుగా ఉన్న పరిజ్ఞాన పథకాలకు సాయం అందిస్తూ ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోదనా వ్యాప్తి కేం&రదాల సభ పంట కోత అనంతర పరిజ్ఞాన పై భారత సహకార పరిశోధనా పథకాలు మొదలైన వాటి ద్వారా పంట లేదా ప్రదేశ పొలాలనుసారం పంటకోత అనంతర పరిజ్ఞానం పై ప్రత్యక్ష ప్రదర్శన మరియు ఇతరత్రా ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరిస్తూ ఉన్నది. ఎంపిక చేయబడ్డ రైతులు, లబ్ధిదారులు, సంబంధిత శాస్త్రవేత్తలు ఈ విజ్ఞానంపై శిక్షణ పొందుటకు ఒక్కొక్క రైతుకు వారానికి రూ. 2,600/-లు, ఒక్కొక్క (తయారీ దారుడి) లబ్ధిదారుడు శాస్త్రవేత్తకు వారానికి రూ. 3,000/-లు ఆర్థిక సాయాన్ని శిక్షణా కేంద్రాలకు అందచేస్తూ ఉన్నది.

## 12. వ్యవసాయ యాంత్రీకరణ (అందించే) గరిష్ఠ సహాయ సరళి.

| వ. నెం. | యంత్రం / పరికరము | | అందించే గరిష్ఠ సహాయ సరళి |
|---|---|---|---|
| 1. | ట్రాక్టరు | - | ధరలో 25% లేదా 45,000 వరకు – 40 హెచ్.పి. వరకు |
| 2. | పవర్ టిల్లరు | - | ధరలో 40% లేదా 45,000 వరకు – 8 హెచ్.పి. అంతకాన్న ఎక్కువ |
| 3. | స్వయం ఆధారిత యంత్రాలు | - | ధరలో 25% లేదా 40,000 వరకు– |
| 4. | ప్రత్యేక శక్తి ఛోదక ఉపకరణములు | - | 1) ధరలో 25% లేదా 15,000 వరకు |

ప్రత్యేక తరహా శక్తి ఛోదకాలైన బంగాళదుంప, గొర్రు, బంగాళదుంప త్రవ్వు పరికరం, పట్టి దుక్కి గొర్రు, పంట కోయు పరికరం, శుభ్రం చేసి వర్గీకరణ చేయుపరికరం, ఆరుదల పరికరం, మొదళ్ళ కత్తిరించు పరికరం, చలన – పండ్ల తోటి శక్తి ఛోదక దంతి, చిన్న రైస్‌మిల్, కల్టిప్యాకర్, ఎర్రగడ్డ త్రవ్వే పరికరం, క్యారెట్ త్రవ్వే పరికరం, అరటినార తీయు పరికరం.

2) ధరలో 40% లేదా 20,000 రూపాయల వరకు

శూన్య గొర్రు, బోదెలపై విత్తు పరికరం, చెఱుకు కత్తిరించి నాటు పరికరం, పాదులు త్రవ్వే పరికరం రంధ్రాలు చేయు పరికరం, భ్రమణ నాగలి, కోసి కట్టు కట్టె యంత్రం, హ్యాపి సిడర్ / సంతోష గొర్రు, కూరగాయల నారు నాటు పరికరం, గాలి సహాయక కూరగాయల గొర్రు.

గమనిక : పైన సూచించిన పరికరాలే గాక రాష్ట్ర ప్రభుత్వాలచే సూచించబడి వ్యవసాయము మరియు సహకార విభాగము చేత గుర్తింపబడిన ఏ ఇతర పరికరానికైనా రాయితీ లభిస్తుంది.

| | | | |
|---|---|---|---|
| 5. | మానవ ఆధారిత పరికరములు / పనిముట్లు | - | ధరలో 25% లేదా 2000రూ. వరకు |
| 6. | పశు ఆధారిత పరికరములు | - | ధరలో 25% లేదా 2500 రూ. వరకు |
| 7. | పశు ఆధారిత పనిముట్ట లాగునది | - | ధరలో 25% లేదా 6000 రూ. వరకు ప్రత్యేక తరహా ఆ పశు ఆధారిత ఉపకరణములైన ఉదా॥కు (1) పనిమట్టు లాగునది (కనీసం 4 ఉపపరికములతో) (2) మొలకవరి గొర్రు |

| | | | |
|---|---|---|---|
| 8. | శక్తి ఛోదక ఉపకరణము (ట్రాక్టరు / పవర్ టిల్లర్ ఆధారిత) ((ట్రాక్టరు / పవర్ టిల్లర్‌చే నడపబడు అన్నీ దేశీ ఉపకరణములు / పరికరములు | – | (1) ధరలో 25% లేదా 10000రూ. వరకు ట్రాక్టరు ఆధారిత పరికరాలైన ఉదా॥ రెక్క నాగలి, చక్రపు నాగలి గుంటక, టిల్లరు, విత్తన ఎరువు గొర్రు. (2) ధరలో 25% లేదా 10,0000/- వరకు శక్తి ఛోదకాలైన గుంటక, టిల్లరు, విత్తన గొర్రు. |
| 9. | శక్తిఛోదక నూర్పు యంత్రములు | – | ధరలో 25% లేదా 12,000 రూ.వరకు |
| 10. | డీజిల్ / ఈ విద్యుత్తు పంపులు | – | ధరలో 50% లేదా 10,000రూ. వరకు 7.5 హెచ్.పి./5 కి.వాటు వరకు |
| 11. | శ్రీవరి దంతి | – | ధరలో 50% లేదా 3000 రూ. వరకు (రెండింటిలో తక్కువ) |
| 12. | సస్యరక్షణా పరికరములు | – | (1) ధరలో 25% లేదా 800 రూ.వరకు<br>(2) శక్తి ఛోదక ధరలో 25% లేదా 2000 రూ.వరకు<br>(3) ట్రాక్టరు ఆధారిత 25% లేదా 4000 రూ.వరకు<br>(4) ఎయిరో-బ్లాస్ట్ 25% లేదా 25,000 రూ.వరకు |
| 13. | జోడి కోత యంత్రము (కంబైన్ హార్వెస్టరు) (పై వాటివాలె కాక ఈ యంత్రానికి ఆర్థిక సహాయం కావాలంటే ప్రభుత్వేతర సంస్థలు కాకుండ, రైతు బృందాలు, నమోదైన సహకార సంఘాలు, వ్యవసాయ రుణ పరపతి సంఘాలు, నానా ప్రయోజన, వ్యసాయ సాగు / రైతు సంఘాలు, స్వయం సహాయక బృందాలు వంటివై ఉండాలి. అంతేగాకుండా ఈ యంత్రము వ్యవసాయ మరియు సహకార విభాము సిఫారసుదై ఉండాలి. | – | ధరలో 25% లేదా 1.50 లక్ష రూ. వరకు (తక్కువ దానికి) (సాధారణంగా కోత రంపాలు 12-14 అడుగులు కలిగిన యంత్రాలు ధర 7-9 లక్షలు ఉండటం వలన) |